



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 9 జూలై 2025 పేజీలు 13


# ప్రజల వద్దకే సభాపతి

## వారంలో రెండు మండలాలు

- ప్రభుత్వ పథకాలపై ఆరా
- ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్



మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై08)ప్రజా ప్రభూత్వంలో రేవంత్‌రెడ్డి హాయంలో ప్రభూతము ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీస్తూప్రభూత్వ పథకాలు దుర్వినియేగం కాకుండా చూడాలనీ తనుప్రజలవద్దకే సభాపతి అనే నినాదంతో నేటి నుండి ప్రారంభిస్తూ ప్రతి వారంలో రెండుమండలాలను ఎంచుకొని ప్రజల వద్దకు వెళ్ళుతున్నట్లు స్పీకర్ జి. ప్రసాద్‌కుమార్ పేర్కోన్నారు. మిగతా 3లో

# ప్రజల గుండెల్లో వైఎస్ఆర్

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్






షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 08): తెలుగు ప్రజల గుండెల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని, ముఖ్యమంత్రిగా ఆయన ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. మంగళవారం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రె డ్డి 76వ జయంతిని షాద్‌నగర్ పట్టణంలో ఎమ్మెల్యే ఆద్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. మిగతా 2లో

# నిరుపేదల కడుపు నింపుతున్న ప్రభుత్వం

## -నిరుపేద ఇంట్లో భోజనం చేయడం సంతృప్తినిచ్చింది : ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 8) ః నిరుపేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంపల్లి వార్డులో చేవెళ్ల సహకారం సంఘం డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేదైన జీవనోళ్ల కృష్ణ ఇంట్లో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో కుటుంబ సభ్యులు, నాయ కులతో కలిసి ఎమ్మెల్యే మధ్యాహ్న భోజనం చేశారు. మిగతా 2లో

# దేవాలయం అభివృద్ధికి కోసం నా వంతు సహకారం అందిస్తా

## – రూ.5లక్షలు నిధులు మంజురు చేసిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి

పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 08)ః పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో కొలువుదీరిన శ్రీ చెన్న కేశవ స్వామి దేవాలయం అభివృద్ధికి కోసం తన వంతు సహకారం అందిస్తానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పశుగణాభిద్ది సంస్థ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ వీరప్ప, గ్రామ పెద్దలు శ్రీని వాస్‌రెడ్డి , విష్ణువర్ధన్‌రెడ్డి, వెంక టయ్య, మండల కో– ఆక్షన్ మాజీ సభ్యుడు నషీర్, మైపాల్‌రెడ్డితో పాటు పలు వురు పాల్గొని చెన్న కేశవ దేవాల యం అభి వృద్ధి కోసం తన వంతు సహ కారం, అందించాలని మిగతా 3లో



# కాస్మొటిక్, డైట్ చార్జీల పెంపుతో వసతిగృహ విద్యార్థులకు మేలు

★వసతిగృహ విద్యార్థులు,మాజీ ఎంపిటిసి ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి సహపంక్తి భోజనం చేసిన కాంగ్రెస్ సీనియర్ నేత జవహర్‌లాల్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 08): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను రూపొందించి సమర్థవంతంగా అమలుచేస్తున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత జవహర్‌లాల్‌నాయక్ అన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన హామిలను అమలుచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వసతిగృహ విద్యార్థుల ఇబ్బందులు గుర్తించి కాస్మొటిక్, డైట్ ఛార్జీలను పెంచడం ఆనందకరమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కడ్తాల్ మండలం మైసిగండి ఆశ్రమ పాఠశాలలో స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ కిరణ్, మాజీ ఎంపిటిసి ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్‌లు ఆశ్రమపాఠశాల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం జవహర్‌లాల్ నాయక్ మాట్లాడుతూ గత పాలకులు గడిచిన 16 సంవత్సరాల నుండి వసతిగృహ విద్యార్థులకు కాస్మొటిక్ ఛార్జీలు, గత 8 సంవత్సరాల నుండి డైట్ చార్జీలు పెంచకపోవడంతో విద్యార్థులను ఇబ్బందులు గుర్తించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కాస్మొటిక్ చార్జీలు 200%, డైట్ చార్జీలు 40 శాతం పెంచి ఈ రాష్ట్రంలో 8 లక్షలకు పైగా ఉన్న వసతిగృహాల విద్యార్థులను మేలు చేశారని జవహర్‌లాల్‌నాయక్ కొనియాడారు. అదేవిధంగా ప్రతి హాస్టల్లో 5లక్షల రూపాయలతో త్రాగునీరు కొరకు ప్యూరిఫైడ్ వాటర్‌ప్లాంట్లు ఏర్పాటుచేసి విద్యార్థులకు స్వచ్ఛమైన ఫిల్టర్ నీరు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆయన పేర్కొన్నారు. ఈ యేడాది విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే పాఠశాలలు, వసతిగృహాలకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులతో పాటు పర్మినెంట్ ఆర్టికల్ కింద ట్రంకు బాక్సు, కార్పేట్, బెడ్, డ్రెస్సులు, తినడానికి కావలిసిన వస్తువులు ప్రభుత్వం



సమకూర్చినట్లు జవహర్‌లాల్ నాయక్ వివరించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాల్లో సమస్యలు పరిష్కరించబడి విద్యార్థులంతా ఆనందంగా ఉంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు హీరాసింగ్ నాయక్, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు తులసిరాం నాయక్, రాము నాయక్, వసతిగృహ వార్డెన్ బాలరాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు భగవతి, సరిత, నయిమోద్దీన్, సంతోష్ కుమార్, వెంకటయ్య, సురేష్, శ్రీశైలం, మంజుల, పిహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై మోకిల పోలీసుల నిఘా

**-38 కిలోల గంజాయిని పట్టుకున్న మోకిలా, రాజేంద్రనగర్ ఎస్వోటీ పోలీసులు -రోజురోజుకు భారీగా పట్టుబడుతున్న గంజాయి**

**-మాదకద్రవ్యాల నివారణపై కఠిన చర్యలు : నార్సింగ్ ఏసిపి రమణ గౌడ్, మోకిల సిఐ వీరబాబు**





శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూలై 8) 38 కిలోల గంజాయి పట్టుబడ్డ సంఘటన మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నార్సింగ్ ఏసిపి రమణ గౌడ్, మోకిలా సిఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రోజున రాజేంద్రనగర్‌ఎస్‌ఓటి పోలీసులు, మోకిల పోలీసులు సంయుక్తంగా పక్కా సమాచారంతో నిర్వహించిన ఆపరేషన్ లో కొల్లూరు గేట్ సమీపంలో బృందావన్ గార్డెన్స్ వద్ద అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 38 కిలోల గంజాయిని, ఐదు మొబైల్ ఫోన్లు, రూపాయలు 2000 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ నలుగురు వ్యక్తులు ఒరిస్సా రాష్ట్రంలోని గంజాం జిల్లా నుండి ప్రదీప్ అనే వ్యక్తి నుండి గంజాయిని తీసుకువచ్చి హైదరాబాద్ నగర శివారులో గల కార్మికులు పనిచేసే ప్రాంతాలలో గంజాయిని విక్రయించాలనుకున్నారు. మొకిల పోలీసులు మరియు రాజేంద్రనగర్ ఎస్‌ఓటి పోలీసులు పక్కా సమాచారంతో గంజాయిని పట్టుకొని, నలుగురు వ్యక్తులను పోలీస్ స్టేషన్కు తరలించారు. ఏసీపీ రమణ గౌడ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా పై పోలీసులు నిఘ పెట్టారని, మాదక ద్రవ్యాల విషయంలో ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. ప్రజలకు ఎక్కడైనా అక్రమ గంజాయికి సంబంధించిన సమాచారం ఉంటే, స్థానిక పోలీస్ స్టేషన్లో గాని, టోల్ ఫ్రీ నెంబర్ 108 కు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. అక్రమ గంజాయి రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులు దశరథి ప్రధాన్ (25), శిబ నహక్, నిలు మండల్, సాగర్ సమాల్ అనే వ్యక్తుల పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏసిపి రమణ గౌడ్, సిఐ వీరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టి సీఐ అంజయ్య మరియు ఎస్‌ఓటీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

**సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు డి.కిషన్**





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 08) :కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు డి.కిషన్ అన్నారు.మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధిలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న పారిశ్రామిక కార్మికులకు, అసంఘటిత రంగ కార్మికులకు, ట్రాన్స్పోర్ట్, హమాలీ కార్మికులకు, మున్సిపల్ కార్మికులకు, భవన నిర్మాణ కార్మికులకు సిఐటియు నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డి. కిషన్ మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలు యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. మేడే అమరవీరుల స్ఫూర్తితో దేశ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను చట్టాలను నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారి, కార్పోరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేందుకు కుట్రపూరితమైన చర్యలకు పూనుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేబర్ కోడ్ లను బలపరుస్తూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవో నెంబర్ 282 ను ప్రవేశపెట్టి ఎనిమిది గంటల స్థానంలో పన్నెండు గంటలు పని చేయించవచ్చని ఆదేశాలు జారీ చేయడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు నేడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు తుర్కయంజాల్ మున్సిపల్ నాయకులు మండల సత్యనారాయణ, జంగిలి ఆశీర్వాదం, కందుకూరి శారద, ఇల్లూరి భాస్కర్, బడుగు శంకరయ్య, యాదగిరి పాల్గొన్నారు.

## క్రైస్తవ భవన నిర్మాణం, స్మశానవాటిక కొరకు మంత్రికి వినతి



మొయినాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 08): క్రైస్తవుల సంక్షేమార్ధం క్రైస్తవ భవనం, స్మశాన వాటిక నిర్మాణం కొరకు చేవెల్ల నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు టి. అబ్రహం ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు రాష్ట్ర క్యాబినెట్‌లో లక్ష్మణ్‌కుమార్‌కు స్థానం దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి వారు శుభాకాంక్షలు తెలిపారు. వినతిపత్రం అందజేసినవారిలో నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు టి. అబ్రహం, కార్యదర్శి ఎం.ఎం శామ్యూల్, కమిటి సభ్యులు టియుసిపిఎ రాష్ట్ర కార్యదర్శి గోనె సోలమన్ రాజ్, కోశాధికారి బెనోని రిచర్డ్ తదితరులు ఉన్నారు.

# ప్రజల గుండెల్లో వైఎస్ఆర్



**మొదటిపేజీ తరువాయి...** పట్టణ ముఖ్య కూడలిలో గల వైఎస్ఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్ గొప్ప రాజకీయ దురందరుడని ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి అని అన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా ప్రమాణస్వీకారం చేయగానే ఎల్బీస్టేడియంలో ప్రజల ముందే ఉచిత విద్యుత్ ఫైలుపై సంతకం చేశారని గుర్తుచేశారు. పల్లెలకు వైద్యాన్ని చేరువ చేసి పేద ప్రజల ప్రాణాలను కాపాడిన గొప్ప నాయకుడని అన్నారు. ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్‌అలీఖాన్ బాబర్, పట్టణ అధ్యక్షుడు కె చెన్నయ్య, మున్సిపల్ మాజీ చైర్మెన్ విశ్వం, నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, తిరుపతిరెడ్డి, రఘు, ఇబ్రాహిం, జమ్రుద్‌ఖాన్, కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరక్టర్ కరుణాకర్, యువనాయకులు అందె మోహన్, ముబారక్, గోదా మాదవులు, జావగారి రవి, మాజీ కౌన్సిలర్ కృష్ణవేణి, దంగు శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపిటిసి శ్రీశైలం, మహిళా నాయకురాలు వర్ష, నాయకులు లింగారం మాదయ్య, రఘుమారెడ్డి, బీసి సేన అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప, మానపాటి ప్రదీప్, కొప్పునూరి ప్రవీణ్, దిలీప్, నల్లమోని శ్రీధర్, వీర్లపల్లి అన్వర్, లింగారెడ్డి గూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల కడుపు నింపుతున్న ప్రభుత్వం



**మొదటిపేజీ తరువాయి...** ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేసిన సన్నబియ్యంతో భోజనం చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ప్రతి నిరుపేద ఇంట్లో సన్నబియ్యంతో భోజనం ఉండాలనే లక్ష్యంతో రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. సన్నబియ్యంతో పేదలు మూడుల పూటలా తృప్తిగా భోజనం చేస్తున్నారని తెలిపారు. సన్నబియ్యంతో పేద ప్రజల ఇంట్లో ప్రతి రోజు పండుగ చేసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. అనంతరం జీవనోళ్ల కృష్ణ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర పొలూష్యన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, జనార్దన్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్,మాజీ సర్పంచులు గోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఎన్ను జంగారెడ్డి, రమేష్‌గౌడ్, ముడిమ్యాల సొసైటి ఉపాధ్యక్షులు ఎర్ర మల్లేష్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, నియోజకవర్గం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ చాన్‌పాషా, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు,నాయకులు నడిమోళ్ల శంకర్, రవీందర్, సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యులు రవీందర్ తదితరులు ఉన్నారు.

# పెద్దేముల్ మండలంలో ఇద్దరికి కుక్క కాటు ...

**– నాగులపల్లిలో ఒకరు ... ఆత్మూర్‌లో మరో చిన్నారికి – ఒకరికి సీరియస్ హైద్రాబాద్‌కు రిఫర్**







పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 08)ః విధి కుక్కలు ఇద్దరిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మంగళవారం పెద్దేముల్ మండలంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండల నాగులపల్లి గ్రామానికి చెందిన కుర్వ కిష్టప్ప (58), ఆత్మూర్ గ్రామానికి చెందిన ఆరేళ్ల చిన్నారి అకీల్‌లకు మంగళవారం ఉదయం గ్రామ కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిల్లో కుర్వ కిష్టప్పకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే వైద్య చికిత్స నిమిత్తం తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. కుక్కలు తీవ్ర గాయాలు చేయడంతో అక్కడ ప్రథమ చికిత్స నిమిత్తం వైధ్యులు హైద్రాబాద్‌కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలియచేశారు. అదే విధంగా ఆత్మూర్ గ్రామానికి చెందిన ఆరేళ్ల చిన్నారి అకీల్ ఉదయం పాఠశాలకు వెళ్లటానికి సిద్ధం అవుతుండగా ఇంటి ముందు గుర్తు తెలియని కుక్క వచ్చి చేతికి తీవ్ర గాయం చేయడంతో కుటుంబ సభ్యులు వైద్య చికిత్స నిమిత్తం తాండూరుకు తరలించారు. గత నెల రోజుల క్రితం జనగాం గ్రామానికి చెందిన నారమోని లక్ష్మీ, ఇందూరు గ్రామానికి చెందిన మరో వ్యక్తి మృతి క్కు కాటుకు మృతి చెందడంతో ప్రజలు భయందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైె పంచాయతి అధికారులు గ్రామంలో ఉన్న కుక్కలను గ్రామం నుండి గ్రామం భయటకు తరమికోట్టాలని , గ్రామ పంచామతీలల్లోక్కు కాటు మందులు అందుబాటుల్లో ఉంచాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఆత్మూర్ గ్రామంలో చిన్నారికి కటేషిన కుక్క ఎర్రికుక్క అని గ్రామ ప్రజలు చెప్పడంతో అకీల్ తల్లి , తండ్రులు , కుటుంబ సభ్యులు భయందోళనకు గురువుతున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

- కంప్యూటర్ బోధన అందిస్తున్నాం
- డీఈఓ రేణుకాదేవి వెల్లడి
- విద్యార్థుల తల్లిదండ్రులతో డీఈఓ సమావేశం





తాండూరు రూరల్,మేజర్ న్యూస్(జూలై 08):విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు కంప్యూటర్ విద్యను ప్రభుత్వం అందిస్తుందని,ప్రభుత్వ పాఠశాలలలో పేద విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు నోటుబుక్కులను అందిస్తున్నామని డీఈవో రేణుక దేవి పేర్కొన్నారు.మంగళవారం తాండూరు మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఆమె సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రజా ప్రభుత్వ పాలనలో నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలతో పాటు దుస్తులను పంపిణీ చేస్తుందన్నారు.అదే విధంగా మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు.నిరుపేద కుటుంబాలు మీ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని వారికి కావలసిన సౌకర్యాలను ప్రభుత్వం చూసుకుంటుందని తల్లిదండ్రులకు సూచించారు. భవిష్యత్తు తరాలకు కావలసిన విద్యను విద్యార్థులకు అందించే బాధ్యత ఉపాధ్యాయులేదనని ఆమె గుర్తు చేశారు.తాండూరు మండల పార్టీ అధ్యక్షులు జన్నె నాగప్ప మాట్లాడుతూ.....తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం నిరుపేద కుటుంబాలలో పిల్లలను చదివించే స్తోమత లేని వారికి మా ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంతో పాటు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులతోపాటు ఏకరూప దుస్తులను అంది స్తుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సెక్టోల్ ఆఫీసర్ రాజీని, ఎంఈఓ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రాజప్ప గౌడ్, పురుషోత్తం రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పాక్రోజి,ప్రధానోపాధ్యాయురాలు లీలావతి, ఉపాధ్యాయులు ఉమా రాణి, సుశీల, మాధురి,రమాదేవి, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై, బెల్ట్ పంపిణీ చేసిన రవీందర్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 08)ః ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం గ్రామస్తుల సహకారం ఎంతగానో అవసరమని నస్కల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ కుమారి అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా పరిగి మండలం నస్కల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బిళ్లపాటి శ్రీనివాస్,రవీందర్ లు టై ,బెల్ట్ లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు ఎం.రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తాను చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత సహకారం అందించాలనే ఆలోచన అందరిలో రావాలని, దాని ద్వారా ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తాయని చెప్పారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఉచితంగా టై,బెల్ట్ లు అందించిన రవీందర్,శ్రీనివాస్ ను అభినందించారు. బోల్ట్,టై అందించడంతో విద్యార్థులు,ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవలు మున్ముందు చేయాలని వారిని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవాలయం అభివృద్దికి కోసం నా వంతు సహకారం అందిస్తా

***మొదటిపేజీ తరువాయి...*** దేవాలయం అభివృద్ధికి చేయుత నివ్వాలని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డిని కోరగా వెంటనే స్పందిచిన మహేందర్‌రెడ్డి దేవాలయంలో మౌళిక సదుపాయాలకు రూ.5లక్షల నిధులు మంజురు చేస్తున్నట్లు మహేందర్‌రెడ్డి అన్నారు.ఈ నిధులతో ముందుగా దేవాలయం పరిసరాల్లో సీసీ రోడ్డు నిర్మించుకోవాలని ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి సూచించారు.అలాగే మిగిత అభివృద్ధి పనుల కోసం అవసరం అయిన నిధులు మరోధఫా సమకురుస్తానని మహీ ఇచ్చారు.గతంలో గాజీపూర్ గ్రామ అభివృద్ధికి లక్షల రుపాయల నిధులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.తాండూరు నియోజక ప్రజల కోసం ఎదరు ఏది అడగిన ఇవ్వడానానికి సిద్దంగా ఉన్నానన్నారు.

## గొట్లపల్లిలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి ...

**– ఐదుగురిపై కేసు ... రూ.7, 230 స్వాదీనం**

పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 08)ః పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఐదుగురిని పట్టుకోని పోలీస్ కేసు నమోదు చేసిన సంఘటన మంగళవారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది.ఎస్ఐ ప్రశాంత్‌వర్ధన్ తెలపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండల గొట్లపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం సుమారు 4గంటల సమయంలో నమ్మదగిన సమాచారం ప్రకారం గొట్లపల్లి గ్రామంలోని హన్‌మాన్ దేవాలయం ఎదురుగ గల పశువుల పాక పక్కన పేకాట ఆడుతుండగ దాడులు నిర్వహించి ఐదుగురు పేకాట రాయుళ్లను పట్టుకున్నారు.వారి వద్ద నుండి రూ.7,230 రుపాయలు స్వాదీనం చేసుకోని . పోలీస్ కేసు నమోదు చేసి దార్యప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలియచేశారు.

# ప్రజల వద్దకే సభాపతి





***మొదటిపేజీ తరువాయి...*** మర్పల్లి మండలంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో మంగళవారంప్రభూత్వ అధికారులతో,ప్రజల సమస్యలపై ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ప్రజలు చెప్పే సమస్యలపై అధికారులతో అప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించారు.ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్లు,విద్యుత్,వ్యవసాయ,రేషన్‌కార్డులు,మొదలగు విషయాలపై ప్రజలు స్పీకర్ దృష్టికి తీసుకు వచ్చారు.సంబందిత అధికారులకు ఆయన ఎండార్స్ చేసి సాధ్యమైనంత సమయంలో సమస్యలు పరిష్కరించాలనీ ఆయన అధికారులను ఆదేశించారు.నియేజకవర్గంలోని కొట్‌పల్లి ,నందివాగు,సర్పన్‌పల్లి,మొదలగు ప్రాజెక్టులను అవసరమైన నిధులు కెటాయించి సుందరీకరనం చేసి పర్యాటకకేంధ్రంగా తీర్చి దిద్ది అభివృద్ధికి పాటుపడుతాననీ ఆయన తెలిపారు.ప్రతి మండలంలో ప్రజల వద్దకు నేరుగా వెళ్ళి ప్రజాసమస్యలను పరిష్కరిస్తూ ప్రజలతో మమేకమై రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పూర్తిగ కాంగ్రెస్ పార్టీ కైవసం చేస్తూ ప్రతిగ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాననీ ఆయన పేర్కోన్నారు.క్కులబెడతో ప్రతి గ్రామంలో చిన్నలుపెద్దలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారనీ ఘనాపూర్ గ్రామంలో వడ్ల నాగమూర్తికుక్క కాటుకు గురై మరణించడం విఛాం కరమనీ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు కలెక్టర్‌తో మాట్లాడి కుక్కల బెడద నుండి కాపాడడానికి కృషిచేస్తాననీ ఆయన తెలిపారు.

ఘనాపూర్,కల్కోడాలో పారిశ్రామికవాడకు కృషిమండలంలోని ఘనాపూర్,కల్కోడ లో ప్రభూత్వ భూములు అధికంగా ఉన్నాయనీ అక్కడ పారిశ్రామిక వాడను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనీ ప్రయ్నం చేస్థున్నట్లు ఆయన విలేఖర్లతో చెప్పారు.నియేజక వర్గంలో అతి త్వరలో నవోదయ పాఠవాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.రేవంత్‌రెడ్డి సి.ఎం హాయంలో ప్రజాప్రభూత్వం ఏర్పడిందనీ ఓ వైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమం కోసం కృషి చేస్తాననీ ఆయనతెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపడిఓ రాజమల్లయ్య,తహాశిల్దార్ పురుశొత్తం,ఎంఇఓ అంజిలయ్య,విద్యుత్ ఏఇ.రాంచందర్,పిఆర్,పంచాయత్‌రాజ్ అధికారులు, జితెందర్, నాయకులు, జి.,రాములుయాదవ్,పార్టీ అధ్యక్షడు టి.సురేశ్,ఎం .సురేశ్,ఎం రామేశ్వర్‌ఉప్పరి నాగేశ్,ఖలీమొద్దీన్,క్రిష్ణారెడ్డి,రఫి,ఫస్సీ,వివిధ గ్రామాల నాయకులు,కార్యకర్తలుపాల్గోన్నారు.డియస్పీ ఆద్వర్యంలో సి.ఐ రాజశేఖర్,ఆద్వర్యంలో మర్పల్లి ఎయస్.ఐ గఫార్,పోలీసుల చేత బందోబస్తు నిర్శయించారు.అనంతరం మండ లకార్యాలయంలో మొక్కలను స్పీకర్,డియస్పీ నాటారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం అభినందనీయం

▶▶ కొల్కులపల్లి జడ్పిహెచ్ఎస్‌కు చెందిన 120మంది విద్యార్థినీ, విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లు పంపిణీ చేసిన మాల్ సిరి ఫంక్షన్‌హాల్ యజమాని రామ్మోహన్‌గుప్త, అరుణ దంపతులు ▶▶ రామ్మోహన్, అరుణ దంపతులను సత్కరించి అభినందించిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 08):ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వంతో పాటు దాతలు, పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహకారం అభినంధణీయమని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్ కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు.మాడ్గుల మండలం కొల్కులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వసతుల కల్పన, సౌకర్యాల పెంపుకు పాలక ప్రభుత్వాలతో పాటు తమ సొంత నిధులు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు, పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు ముందుకువచ్చి అభివృద్ధి చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు మాల్ పట్టణంలోని సిరి ఫంక్షన్‌హాల్ యజమాని తేరటుపల్లి రామ్మోహన్ గుప్త, అరుణ దంపతులు కొల్కులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 120మంది విద్యార్థినీ, విద్యార్థులకు మధ్యాహ్నభోజన ప్లేట్లు పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై దాతలు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థినీ, విద్యార్థులకు మధ్యాహ్నభోజన ప్లేట్లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్నభోజన ప్లేట్లు సమకూర్చిన దాత తేరటుపల్లి రామ్మోహన్ గుప్త, అరుణ దంపతులను ఆయన శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఏఎమ్‌సి మాజీ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులంతా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి చిన్నారుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందించాలి



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 8)ః మణికొండ మున్సిపల్‌లోని శ్రీరామ్‌నగర్ కాలనీలో గత వారం జరిగిన కాలనీ సంక్షేమ సంఘం ఎలక్షన్‌లో నూతనంగా ఎన్నొకోబడిన సంక్షేమ సంఘం అధ్యక్షులు సూర్యనారాయణరెడ్డి మరియు పాలక వర్గ సభ్యులు మంగళవారం మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డిని కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి సంక్షేమానికి తమ వంతు తొడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలలలో వసతులు కల్పించకుండా బడిబాట చేపట్టడం దేనికి సంకేతం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూలై 08) ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించకుండా బడిబాట కార్యక్రమం చేపట్టి ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని ప్రచారం చేయడం దేనికి సంకేతం అని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ ప్రశ్నించారు. మంగళవారం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఆమనగల్లు ఎంఈఓ పాండు కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వం విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు స్కూల్ లపై చర్యలు తీసుకొని ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. అప్పుడే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, సాయి, ఆంజనేయులు, పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## – ఇంచార్జ్ ఎంపిడిఓ కిష్టయ్య



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 08): మహిళ సంఘాల మహిళలు ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడి రుణాలతో ఆర్థికంగా ఎదగాలని కేశంపేట ఇంచార్జ్ ఎంపిడిఓ కిష్టయ్య అన్నారు. మండల మహిళా సమాఖ్యలో మంగళవారం ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి సంబరాలు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు బ్యాంకుల ద్వారా పౌల్ట్రీ, పాడిలతో పాటు అనే స్కీంలను తీసుకువచ్చిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాకారంతో మహిళలు ఆర్థికంగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, కార్యదర్శి సుగుణమ్మ, కోశాధికారి గీత, ఏపిఎం భగవంతు, సిసిలు రాంచంద్రయ్య, మల్లేష్, యాదయ్య, నర్సింహ్మా, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ రోహింగ్యాలతో రాష్ట్ర, దేశానికి ప్రమాదం: అందేలా శ్రీరాములు

★రోహింగ్యాలపై చర్యలు తీసుకోండి ★కేంద్ర మంత్రి బండి సంజయ్ కి వినతి పత్రం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 08): బాలాపూర్ ప్రాంతంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలతో రాష్ట్రానికి, దేశానికి ప్రమాదం పొంచి ఉందని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందేలా శ్రీరాములు యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలపై చర్యలు తీసుకోవాలని మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కరీంనగర్ లో వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అందేలా శ్రీరాములు మాట్లాడుతూ. బాలాపూర్ లో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలపై గత కొన్ని నెలలుగా పోరాటం చేస్తున్నానని తెలిపారు. రోహింగ్యాలు పొందుతున్నటువంటి ప్రభుత్వ గుర్తింపు కార్డులు, వాహనాలు, డ్రైవింగ్ లైసెన్సులు, సిమ్ కార్డులు అక్రమంగా పొందుతున్నారని, వాటికి సంబంధించిన పూర్తి వివరాలను సాక్షాదారాలతో బండి సంజయ్ కి అందజేశామన్నారు. ఈ మేరకు బండి సంజయ్ స్పందించి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి వీలైనంత త్వరగా చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నం చేస్తానని, హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ బిజెపి అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, జిల్లా దిశా కమిటీ మెంబర్ అంబాజీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు





మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై8): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజఖేఖర్‌రెడ్డి జయంతి పందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆద్దర్యంలో మహేశ్వరం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళుర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య, కాకి ఈశ్వర్,శివగంగ ఛైర్మన్ అల్లే కుమార్,దోమ శ్రీనివాస్ రెడ్డి, పాండు నాయక్, రాజు నాయక్,కటికల వైసయ్య, చందు ,విజయ్ రెడ్డి, సంజీవరెడ్డి,సుధాకర్, రాజు,మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గొల్లూరి రాజు, అల్లం బాల్‌రెడ్డి,బొల్లు కుమార్ యాదవ్, పాపయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ పోరాటం చేస్తుంది

టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు



కందుకూరు,మేజర్‌న్యూస్(జూలై8): జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం న్యాయ పోరాటం చేస్తుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు అన్నారు.మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలోని రఘుపతి కాంప్లెక్స్ లో టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం నూతన కమిటీని ఎన్నుకున్నారు. టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడిగాతడకనర్సింహ,కార్యదర్శిగా కోర్వీ సురేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా రాందాస్, మిద్దింటి ప్రభాకర్,మీసాల శ్రీనివాస్ రావు, సహాయ కార్యదర్శులుగా పార్లకుర్ల వెంకటేష్,మారమోనీ ప్రశాంత్ యాదవ్, కోశాధికారిగా రాజు, ప్రచార కార్యదర్శిగా రాజేశ్వరిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ రిపోర్టర్లు గణేష్ ,సురేష్, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు శ్రీరాములు,శేఖర్, ఆంజనేయులు,చండీశ్వర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి : తహసీల్దార్ ఎంవివి ప్రసాద్

★ ఏపీఎం శోభ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా శక్తి సంబరాలు



మంచాల, మేజర్ న్యూస్ (జులై 08) : మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలనుసద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎంవివి ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఏపీఎం శోభ ఆధ్వర్యంలో మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంబరాల్లో ముఖ్యఅతిథిగా తహసీల్దార్ ఎంవివి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ..మహిళా సంఘాల సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అద్యక్షురాలు లక్మలత, కోశాధికారి అనిత, కార్యదర్శి హేమ, సీసీలు లాల్‌సింగ్, సుజాత, వరలక్ష్మి, పద్మశ్రీ, మండల సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

# బోడుప్పల్ దళిత భూములకు న్యాయం




- సీఎం ఆదేశాలతో ల్యాండ్ పూలింగ్‌కు నూతన ఊపిరి
- వజ్రేష్ యాదవ్ కృషి ఫలించింది
- మల్లారెడ్డి జోక్యంతో రైతుల్లో నూతన ఆశ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 8):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దశాబ్దాలుగా సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్న దళిత రైతులకు న్యాయం తథ్యమైంది.ఇట్టి భూముల విషయంలో దళిత రైతులతో కలిసి నియోజకవర్గ నేతలు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి లు మంగళవారం జిల్లా కలెక్టర్ ని కలెక్టర్ కార్యాలయం లో కలిసి, వినతిపత్రం సమర్పించారు.. కాళీ సర్వే నంబర్లు 63/2 నుండి 63/25 వరకు ఉన్న 336 ఎకరాల భూమి పట్టణీకరణతో వ్యవసాయానికి అనర్హమవ్వడంతో, ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా పునఃప్రయోజనానికి మార్గం సుగమం చేసింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఎకరాకు 600 గజాల స్థలాన్ని కేటాయించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.

ఈ మేరకు సీఎం కార్యాలయం నుండి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికు అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయని, అర్హులైన భూస్వాములకు హక్కుల పత్రాలు త్వరలో అందించనున్నట్లు కలెక్టర్ హామీ ఇచ్చారని రైతులు పేర్కొన్నారు.

ల్యాండ్ పూలింగ్ ఆగిపోయిందన్న అపోహకు చెక్ %–% మల్లారెడ్డి కలెక్టర్‌ను కలవడంతో స్పష్టత:

ఇటీవల ల్యాండ్ పూలింగ్ నిలిచిందన్న అపోహల నేపథ్యంలో, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి దళిత రైతులతో కలిసి షామీర్ పేటలోని కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి కలెక్టర్ మను చౌదరిని కలిసి మంగళవారం వినతిపత్రం సమర్పించారు."ప్రతి రైతుకు కనీసం 3300 గజాల స్థలం కేటాయించాలి" అని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్, "అన్ని అంశాలను సమీక్షించి 15 రోజుల్లోగా అలాట్‌మెంట్ లెటర్లు ఇవ్వనున్నాం" అని హామీ ఇచ్చారని మల్లారెడ్డి తెలిపారు.వజ్రేష్ యాదవ్ శ్రమ ఫలించింది %–% రైతులకు భరోసా:

ఈ ఉద్యమానికి ప్రధాన శక్తిగా నిలిచిన వ్యక్తి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్. ఆయన ఎడతెగని ప్రయత్నాలు, అధికారులతో సమన్వయం, రైతులతో నేరుగా చర్చలు చేసి ల్యాండ్ పూలింగ్ ప్రయోజనాలను వివరించడం ద్వారా రైతుల విశ్వాసాన్ని చూరగొన్నారు. వజ్రేష్ యాదవ్ చొరవతో రైతులు స్వచ్ఛందంగా పూలింగ్‌కు అంగీకరించారు.ఈ కార్యక్రమంలో...తోటకూర అజయ్ యాదవ్ (మాజీ బోడుప్పల్ మేయర్), మంద సంజీవ రెడ్డి,మీసాల కృష్ణ,చిన్నగాల కుమార్,చంటి శ్రీను,కే నర్సింహా,రాపోలు ఉపేందర్ (అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు),మహేష్ గౌడ్ (బీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు),కొత్త కిషోర్ గౌడ్ (బీ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి),చీరల నరసింహ (మాజీ కార్పొరేటర్),చీరాల జంగయ్య,దానగళ్ల యాదగిరి,రాపోలు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.రైతుల హర్షం %–% ప్రభుత్వం నిర్ణయాన్ని హర్షాతిరేకంగా స్వాగతించిన ప్రజలు"ఎన్నేళ్లుగా ఎదురు చూస్తున్న మాకు న్యాయం జరిగింది. మా భూములు తిరిగి మనకే వస్తుండటంతో మేము గౌరవంగా భావిస్తున్నాం. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే మల్లారెడ్డి కి,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ లకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు" అని రైతులు పేర్కొన్నారు.



## ఒకే కేంద్రంతో ఇబ్బందులు

### ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతి




కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 8): కొడంగల్‌లో ఒకే ఆధార్ కేంద్రంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అఖిల పక్ష కమిటీ నాయకులు కోరారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్‌లో ఉన్న ఆధార్ కేంద్రానికి మండలంలోని గ్రామీణ ప్రాంతాల నుంచి ఆధార్‌లో మార్పులు, చేర్పుల కోసం వచ్చే ప్రజలు ప్రతీ రోజు తెల్లవారుజాము నుంచే క్యూ కట్టాల్సిన దుస్థితి నెలకొందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి ప్రజల ప్రయోజనం కోసం ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష కమిటీ నాయకులు కృష్ణయాదవ్, రమేశ్‌బాబు, ఆసిఫ్‌ఖాన్, శంకర్‌నాయక్, టి.శేఖర్, ఇందనూర్ బషీర్ అహ్మద్, ఎండీ.నవాజ్, ఎస్.బీ.గుల్షన్ పాల్గొన్నారు.

## పిఎచ్‌సిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. లలితా దేవి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 08)ః ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని అందువల్ల అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. లలితాదేవి పేర్కొన్నారు. మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సిద్ధలూరు, రామయ్య గూడా, దారూరు, నాగసముందర్, కోట్పల్లి బంట్వారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్న ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేకంగా ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్, పోషకాహార లోప సమస్యలు, జననేంద్రియాలకు సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ, రుతుస్రావ సమస్యలు, లైంగిక వ్యాధుల నిర్వహణ వంటి సమస్యలకు పరిష్కారం చూపే విధంగా స్క్రీనింగ్ నిర్వహించాలన్నారు. సాధారణ జబ్బులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మంచి నాణ్యమైన సేవలు అందించడమే గాక అవసరమైతే రోగ నిర్ధారణ పరీక్షలు పిఎచ్‌సిలోగాని, టిఫీ హబ్ లో గాని చేయించాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని అందువల్ల అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. సిబ్బంది అందరూ కూడా ఏమాత్రం అజాగ్రత్త వహించకుండా సేవా గుణంతో పనిచేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ఉప కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పేషెంట్ వెయిటింగ్ ఏరియాలో సరిపడా బెంచీలు లేదా కుర్చీలు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, ఫార్మసీ స్టోర్ లలో మందులను ఒక క్రమ పద్ధతిలో ఉంచుకోవాలని, రికార్డుల నిర్వాహణ క్రమం తప్పకుండా చేయాలన్నారు. ల్యాబ్ లలో అందుబాటులో ఉన్న అన్ని పరికరాలు పనిచేసే స్థితిలో ఉండాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసమే మన వైద్య ఆరోగ్య శాఖ ఉందని ఏమాత్రం అలసత్వం వహించిన ఉపేక్షించేది లేదని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించాలి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 08)ః తెలంగాణ రాష్ట్ర వ్యాపంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల కు బడి బాట ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యాన్ని కల్పించాలని వికారాబాద్ జిల్లా బిసి, ఎస్సీ, ఎస్టీ జేఎసి ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. తెలంగాణలో రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడానికి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ అనగారిన వర్గాల పిల్లలు చదువుతున్నారు. వారికి సరైన విద్య అందాలంటే ప్రతి స్కూలుకు 5 బస్సులు పెట్టి వారిని స్కూలుకు తీసుకువెళ్లి బడి ముగిసిన తర్వాత ఇంటిదగ్గర వదిలిపెట్టాలి మరియు మౌలిక వసతులు కల్పించాలి అప్పుడే ప్రభుత్వ పాఠశాలకు రావడానికి సుమకత వహిస్తారు. కాబట్టి ప్రభుత్వము వెంటనే ఈ వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ మెమోరండం అందజేశారు. ఇందులో పాల్గొన్న వారు రవిందర్, నర్సింలు, శేఖర్, సత్యం, రాజు, రమేష్, నవీన్ రాథోడ్ ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జులై 08)ః దోమ మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని భూమి పూజచేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, సున్నల కృష్ణ, సుర్కరాజు, సుర్కమలయ్య, సుర్క రాఘవులు తదితరులు పాలుగోన్నారు.

## వైఎస్సార్ పేదల గుండెల్లో చిరస్మరణీయుడు

– తట్టెపల్లిలో ఘనంగా రాజన్న జయంతి వేడుకలు

– పాల్గోన్న పలు గ్రామాల నాయకులు



పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 08)ః స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండాపూర్ గోపాల్, టీపీసీసీ మైనార్టీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కన్వీనర్ రియాజ్‌లు అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి, అడ్కిచెర్లతో పాటు పలు గ్రామాలల్లో వైఎస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్ విగ్రహానికి పూల దండలు వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదల హృదయంలో చెరగని నాయకుడిగ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిలిచారన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేని వన్నారు. పేదల సంక్షేమానికి అభ్యున్నతికి అహర్నిషలు కృషి చేసిన మహనీయుడు రాజశేఖర్‌రెడ్డి అన్నారు. 108 అంబులెన్స్, గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిచేందుకు 104అంబులెన్స్ ప్రారంభించిన ఘనత, ఆరోగ్య శ్రీ ద్వార ఎంతో మంది పేదలకు లాభం చేకురుతుందన్నారు.రాజన్న రాజ్యంలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. మళ్లీ రేవంతురెడ్డి రాజ్యంలో మళ్లీ అభివృద్ధి కనబడుతుందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా, రైతు రుణమాఫీ , ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సుతో పాటు అనేక కార్యక్ర మాలు చేపట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.నేటికి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంతురెడ్డి వాటిని అమలు చేయడం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తట్టెపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు నర్సిములు, జగన్, హన్మంతు, విద్యాకర్, బాబహుసేన్, హాజీ పటేల్, పండరి, ఫరూక్, నాజర్ పటేల్, నంజీ నాయక్, జహీర్,ఎర్రవల్లి బిచ్చప్పతో పాటు తదితరులు పాల్గోన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జులై 08)ఃదోమ మండల పరిధిలోని తిమ్మాయి పల్లి,తిమ్మాయి పల్లితాండ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని భూమి పూజ చేసిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడి. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వాణి , కాంగ్రెస్ పార్టీ నాయకులుబంగ్లా యాదయ్య గౌడ్, మాలిస్ శివకుమార్ రెడ్డి,మొగులయ్య గౌడ్, బాబర్, ఆంజనేయులు, గ్రామస్తులు తదితరులు పాలుగోన్నారు.

సూర్య
www.suryaa.com

బుధవారం
9 జూలై 2025

## పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ సభ్యులు




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 08): షాద్‌నగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలను అందజేశారు. మండల పరిధిలోని అన్నారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో లయన్స్ క్లబ్ షాద్‌నగర్ అధ్యక్షుడు రాంచందర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర నాయకుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో నెలకొన్న అసమానతలు తొలగిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రంగారెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు మల్చలం మురళీ, గిరిబాబు, బాలబ్రహ్మచారి, బీజేపీ నాయకులు వినోద్ నాయక్, శివశంకర్, బొక్క కృష్ణ, రెడ్యా నాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల ఆర్థికంగా ఎదగాలి : డీఆర్‌డీఏ ఏపీడీ జోజప్ప



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 08): స్వయం సహాయక సంఘాలు బలోపేతం అయినప్పుడే ఆర్థిక స్వావలంబన సాధ్యం అవుతుందని డీఆర్‌డీఏ ఏపీడి జోజప్ప అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల సమాఖ్య అధ్యక్షులురాలు ధనలక్ష్మి ఆధ్వర్యంలో మహిళశక్తి సంబరాలలో భాగంగా ఏర్పాటు చేసిన 2026 సంవత్సరంలో చేపట్టపల్సిన కార్యక్రమాలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి మహిళను సంఘంలో చేర్పించాలని, కొత్తగా కిషోర బాలికలు, వృద్దుల సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆగిపోయిన సంఘాలను పునరుద్దరించాలని గుర్తు చేశారు. బ్యాంక్‌లోన్ ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలిపారు. పెరటికోళ్ల పెంపకం, స్కూల్ యూనిఫామ్స్ కుట్టడం, క్యాంటీన్స్ మహిళల ద్వారా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న పెట్రోల్‌బంక్‌లు, సోలార్ ప్లాంట్స్,ఆర్టీసీ బస్సులు, ఇందిరమ్మ మహిళా క్యాంటీన్స్ , ఉత్పత్తి బజార్ వంటి సామాజిక కార్యక్రమాలు మొదలైని చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం కవిత, సీసీలు మైసయ్య,గణేష్, మాధవి, రాజు, శ్రీలత, హైమావతి, ప్రభాకర్, శ్రీహరి,ధనలక్ష్మి, మండల సమాఖ్య సభ్యులు గ్రామ సంఘాల అధ్యక్షురాలు, అకౌంటెంట్ రాజేశ్వరి, ఆపరేటర్ మల్లేష్ పాల్గొన్నారు.

## బూత్ కమిటీ అధ్యక్షులుగా పలుస శివప్రసాద్ గౌడ్

★ నియామకపత్రం అందించిన మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 08): మండలంలోని బైరాగిగూడ బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులుగా పలుస శివప్రసాద్ గౌడ్ ఎన్నికయ్యారు. మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి నియామకపత్రం అందించారు. ప్రధానకార్యదర్శిగా కటికల శ్రీకాంత్ ముదిరాజ్, యువమోర్చ ప్రెసిడెంట్ పి. శివగౌడ్, సోషల్ మీడియా ఇంచార్జీ మంచాల అజయ్‌చ మన్‌కీ బాత్ ఇంచార్జీ ఈసంపల్లి నగేష్ గౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ... బీజేపీని బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాని సూచించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సురసాని భూమిరెడ్డి, మాజీ అధ్యక్షులు పండల సత్యనారాయణ గౌడ్, ఎలిమినేటి సంజీవగౌడ్, మంచాల జంగయ్య, పలుస శ్రీనాథ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో విద్యుత్ కష్టాలను తీర్చండి

– డిఈకి వినతిపత్రం అందజేసిన కొత్తపేట గ్రామస్తులు



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 08): కేశంపేట మండలం కొత్తపేటలో నెలకొన్న రైతులు, వినియోగదారుల విద్యుత్ కష్టాలను తీర్చాలని కోరుతూ షాద్‌నగర్ డిఈ శ్యాంసుందర్‌రెడ్డికి మంగళవారం గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో రైతులు, వినియోగదారులు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్థంబాల గురించి డిడిల రూపంలో డబ్బులు కట్టి సంవత్సరం పైగా సమయం గడుస్తున్న అధికారుల పనులు పూర్తి చేయడం లేదని, దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వినతిపత్రంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై స్పందించిన డిఈ శ్యాంసుందర్‌రెడ్డి ఉన్నతాధికారులతో మాట్లాడి కొత్తపేటతో పాటు మండలంలోని గ్రామాల్లో సమస్యలను పరిష్కరించడానికి కావాల్సిన మెటీరియల్ వెంటనే మంజూరు చేయాలని కోరారు. రానున్న 10 రోజుల్లో మండలంలోని పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఏఈ ఈశ్వర్‌ను ఆదేశించారు. వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ నవీన్‌కుమార్, మాజీ ఎంపిటిసి మల్లేష్‌యాదవ్, నాయకులు జగన్‌రెడ్డి, కృష్ణలతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలి

బీసీసేన పట్టణ అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి గౌడ్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 08): మహిళలు అన్ని రంగాల్లో సామాజికంగా, ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీసీసేన పట్టణ అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 4వ వార్డు రాంనగర్ కాలనీలో బీసీసేన మహిళా కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షురాలిగా కమ్మరి అనసూయ, ఉపాధ్యక్షురాలిగా కళ, ప్రధాన కార్యదర్శిగా మాధవి, కార్యదర్శిగా చాకలి ప్రభ, కోశాధికారిగా పావని పద్మశాలిలను ఎన్నుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీసేన నాయకులు కత్తి చంద్రశేఖరప్ప, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన బిజెఎంసి కాంగ్రెస్ పార్టీ నాయకులు



గండిపేట్, మేజర్ న్యూస్ (జులై 08) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదినం సందర్భంగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి హర్ష నగర్ కాలనీలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ , భోగాల శ్రీనివాస్, కట్ట విష్ణు, పూలపల్లి శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మణ్, శంకర్, శ్రీనివాస్ ముదిరాజ్ , మెడ సుధాకర్ ,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి




కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 08) : మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం కొందుర్గు మండల కేంద్రం మహిళ సమాఖ్య భవన ఆవరణలో ఇందిరా మహిళ శక్తి సంబరాలు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. మహిళలు అన్ని రాంగాలలో ముందుకు సాగే ధిశలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మహిళల మేలు కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎమ్ జయమాలిని, గ్రామ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం




మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 8): మణికొండ మున్సిపల్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ప్రధానోపాధ్యాయులు ధశర థ్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కె.రామక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులను అభినందిస్తూ, విద్యార్థుల విద్యా అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరానికి పాఠశాలలో 247 మంది విద్యార్థులు నూతనంగా అడ్మిషన్ తీసుకొగా వారి కోసం విద్యార్థులకు విద్యపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మర్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు, మాజీ వార్డు మెంబర్ సిద్దప్ప, నాయకులు బీరప్ప, మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, శివగంగ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిలో బోనాల పండుగకు దేవాలయాలను ముస్తాబు



గండిపేట, మేజర్ న్యూస్ (జులై 08)బోనాల పండుగ జూలై నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగి గ్రామానికి చెందిన లక్ష్మమ్మ పోచమ్మ దేవాలయాలను కమిటీ సభ్యులు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జూలై 17 న బోనాల పండుగ ను ఘనంగా నిర్వహించడానికి . లక్ష్మమ్మ దేవాలయాన్ని ముస్తాబు చేస్తున్నావని వెల్లడించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోనార్సింగ్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ , మాజీ కౌన్సిలర్ ప్రతినిధి కొల్లూరి కిరణ్ , మాజీ ఎంపిటిసి జల్లి సాయిరాం, కొల్లూరు కైలాష్ , వార్డ్ ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరిస్తాం..

**- బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ - బిజెపి మండల ఉపాధ్యక్షుడు కొండ ఆంజనేయులు**




కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 08)గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని కుల్కచర్ల మండల బిజెపి అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షుడు కొండ ఆంజనేయులు అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బిజేపి మండల ఉపాధ్యక్షుడు కొండ ఆంజనేయులు తన సోంత డబ్బులతో 62మందికి టై, బెల్ట్ పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి స్థాయికి చేరుకుని తల్లిదండ్రులు, పాఠశాలకు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుప్పలి ఆనంద్ కుమార్ విద్యార్థులకు టై బెల్ట్ అందించిన బిజెపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారితో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చెల్లపూర్ గ్రామ బిజెపి నాయకులు మాజీ ఉప సర్పంచ్ పర్వతాపురం వెంకటేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోయిని భీమయ్య, పర్వతాపురం కృష్ణయ్య, మండల ఉపాధ్యక్షులు వెన్నచేడ్ రాజు,ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి వేగం పెంచండి - అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 8):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో భూభారతి మరియు రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిశీలనపై జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా, అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి తక్షణమే పరిష్కరించాలని తహసీల్దార్‌కు సూచించారు.

మంగళవారం మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ భూభారతి, రెవెన్యూ సదస్సులు, మీ సేవా సర్టిఫికెట్ల జారీ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ భూపాల్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

"ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు, రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన ఫిర్యాదులలో ఇప్పటివరకు ఎన్ని పరిష్కరించామో స్పష్టంగా నివేదిక ఇవ్వాలి. దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలి. అవసరమైతే స్థలానికి వెళ్లి పరిశీలన జరపాలి," అని ఆయన అధికారులను ఆదేశించారు.

అలాగే, మీ సేవ ద్వారా జారీయ్యే సర్టిఫికెట్లు అర్హులకే జారీ అయ్యేలా చూడాలని, ఇందుకోసం సంబంధిత వివరాలు క్షేత్రస్థాయిలో సేకరించి



ధృవీకరించాలని చెప్పారు. జాప్యం లేకుండా సర్టిఫికెట్లను జారీ చేయాలన్నారు. తర్వాత ఆయన తహసీల్దార్ కార్యాలయ ఫైళ్లను పరిశీలించి, సిబ్బందిని ప్రోత్సహిస్తూ మార్గనిర్దేశం చేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్ భూపాల్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల ఆరోపణలు అనవసరం - అభివృద్ధిని అడ్డుకోవొద్దు

**వాస్తవాలు తెలుసుకోకుండా దుష్ప్రచారం చేయడం సరికాదు : ముప్పు శ్రీనివాస్ రెడ్డి**



కీసర, మేజర్ న్యూస్ (జూలై 8):"అభివృద్ధి పనులను లేనిపోని ఆరోపణలతో అడ్డుకుంటే సహించబోము" అని నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. మున్సిపాలిటీ 14వ వార్డులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో భాగంగా జరిగిన పరిణామాలపై మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. కాలనీ వాసుల ఆహ్వానంతోనే వెళ్లాం %-% రాజకీయ రంగు అర్ధరహితం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "కమిషనర్ భాస్కర్ రెడ్డి వందరోజుల కార్యాచరణలో భాగంగా అక్కడికి వచ్చారు. నేనూ కాలనీ వాసుల ఆహ్వానంతో వెళ్లాను. అది యాదృచ్ఛిక సమావేశం మాత్రమే. దీనిపై అసత్య ప్రచారం చేయడం దురుద్దేశపూరితమైనది" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన మార్పు తీసుకొస్తోంది "పదేళ్లలో మున్సిపాలిటీలో ఎవరు చేయని అభివృద్ధిని 18 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. నెలరోజుల్లోనే మున్సిపల్ అభివృద్ధికి నిధులు తీసుకొచ్చాం. ప్రజల మద్దతుతో ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారు" అని అన్నారు.

బీజేపీ నేతలపై ప్రజల్లో విశ్వాసం తగ్గింది

"ప్రజలు ఇప్పుడు ఎవరి అభిప్రాయాలు గమనిస్తున్నారు. అసత్య ఆరోపణల ద్వారా బీజేపీ నేతలు తమ స్వార్థం కోసం పని చేస్తున్నారు. ప్రజలు ఇక వారిని నమ్మే పరిస్థితి లేదు" అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, పంగ హరిబాబు, సుమిత్ర సురేష్, ర్యాల ప్రియాంక అనిల్ యాదవ్, మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, 16వ వార్డు ఇంచార్జి వేణుగోపాల్, నాయకులు ప్రవీణ్ యాదవ్, శ్రీరాంనగర్ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్, రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ రెడ్డి, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేటలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

శామీర్ పేట,మేజర్ న్యూస్( జూలై 08): మహానేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా తూము కుంట పురపాలక సంఘం శామీర్ పేట లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు వారు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు, ముఖ్యమంత్రిగా తన పరిపాలన కాలంలో రైతు రుణమాఫీ, 108 అంబులెన్స్, ఆరోగ్యశ్రీ , ఫీజు రియంబర్మెంట్స్, ఆసరా పింఛన్ లు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలతో సంక్షేమ ప్రదాతగా ప్రజలలో చిరస్థాయిగా మిగిలిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్, హజ్ కమిటీ మెంబర్ మహమ్మద్ ముజుబుద్దిన్, మాజీ సర్పంచులు బత్తుల కిషోర్ యాదవ్, కంఠం కృష్ణారెడ్డి నాయకులు బాలరాజ్ గౌడ్, మహమ్మద్ అఫ్జల్ ఖాన్, వంగ నరసింహారెడ్డి, తుంకి మల్లేష్, తుంకి బిక్షపతి, గాదె



వెంకటేష్ బండి శ్రీకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీత పారాయణం - సకల పాప హరణం

**- నేటి నుంచి భగవద్గీత పారాయణం - గీత వాహిని అధ్యక్షురాలు టి.శ్రీదేవి సదానంద రెడ్డి**



వికారాబాద్, మేజర్ న్యూస్ (జూలై 08):హిందూ ధర్మ పరిరక్షణార్థం గీత ప్రచార విశృతికై గీతావాహిని బృందం ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాలుగా ఆషాడ మాసంలో భగవద్గీత పారాయణం జరుపుతున్నట్లు అనంతగిరి (వికారాబాద్) జిల్లా గీత వాహిని బృందం తెలిపారు. ఈ సందర్భంగా గీతావాహిని అధ్యక్షురాలు టీ. శ్రీదేవి సదానంద రెడ్డి మాట్లాడుతూ.... ఈ సంవత్సరం కూడా భగవద్గీత పారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు వికారాబాద్ ప్రాంతంలో నలుమూలలు గల వివిధ దేవాలయాలు పలు ప్రదేశాలలో నిర్వహించనున్నట్లు ఆమే తెలిపారు. హిందూ బంధువులు మరియు గీతా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని వారు కోరారు. ఈ సమావేశంలో గీతావాహిని ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్య, ప్రధాన కార్యదర్శి కె. జయశ్రీ, కోశాధికారి వి. వరలక్ష్మి, కమిటీ సభ్యులు విజయ, ఝాన్సీ రాణి, నీరజ, మాధురి, సంజీవ రాణి, వరలక్ష్మి, సరళ, స్వాతి, సునీత, సరిత, లక్ష్మి, రజిత, లక్ష్మి, మమత ఉన్నారు.

కార్యక్రమ వివరాలు ఇలా ఉన్నాయి:-(9-7-25 నుండి 17-7-25 వరకు)సమయం : ఉదయం 11.00 నుండి 12.30 వరకు 9-7-25, బుధవారం : గణేష్ మండపం, గాంధీ కాలనీ 10-7-25, గురువారం : ఎల్లమ్మ తోట, సూర్య ప్రకాష్ కాలనీ 11-7-25, శుక్రవారం : మల్లికార్జున ఆలయం ,శివారెడ్డి పెట్ 12-7-25, శనివారం : అయ్యప్ప స్వామి దేవాలయం, అయ్యప్ప కాలనీ 13-7-25, ఆదివారం : గౌతమి కాలేజ్, కన్యాలాల్ బాగ్ (గరీబ్ నగర్) 14-7-25, సోమవారం : రామ్ మందిర్, ఓల్డ్ గంజ్ 15-7-25, మంగళవారం : రేణుక ఎల్లమ్మ గుడి, అనంతగిరిపల్లి, బుగ్గ రోడ్ 16-7-25, బుధవారం : హనుమాన్ దేవాలయం, కొత్త గడి (మెయిన్ రోడ్)17-7-25, గురువారం : వైభవలక్ష్మి ఆలయం, మారుతీ నగర్ లో జరగనున్నాయి.

## అప్పా టూ మన్నెగూడ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించి, వేగవంతం చేయాలి

**- లేదంటే విడిఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతాం**

**- విడిడిఎఫ్ అధ్యక్షులు కే.శ్రీనివాస్ డిమాండ్**



వికారాబాద్, మేజర్ న్యూస్ (జూలై 08):పోలీస్ అకాడమీ -మన్నెగూడ జాతీయ రహదారి ( ఎన్ హెచ్- 163)పనులను వెంటనే ప్రారంభిం చి, వేగ వంతంగా పూర్తి చేయాలని లేనిచో కార్యాచరణను తీసు కొని ఉద్యమం తీవ్రతరం చేయాల్సి వస్తుందని వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ ఫోరం ( వి ఢి. ఢి. ఫోరం) అధ్యక్షులు కే.శ్రీనివాస్ హెచ్చ రించారు. మంగ ళవారం ఆయన విడుదల చేసిన ప్రకటన లో ....ఎన్ హెచ్ 163 మార్గంలో ప్రతి రోజు ఏదో ఒక చోట ప్రమాదం జరుగుతూ ఉందని, మృత్యువాత పడుతున్నారని,క్షతగాత్రులు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత నాల్గు సంవత్సరా లుగా పోలీస్ అకాడమీ- మన్నె గూడ మార్గం లో దాదాపు 750 ప్రమాదాలు జరిగాయని, 200 మంది వరకు మరణాలు సంభవించాయని,800 మంది వరకు క్షత గాత్రులు అయ్యారని ఆయన తెలిపారు.జిల్లా ప్రజా ప్రతినిధులు ఈ విషయంలో చొరవ చూపాల ని,మనుషుల ప్రాణాల కంటే ఏదీ ముఖ్యం కాదని అన్నారు.ఈ రోడ్డు విషయ మై తమ ఫోరం అధ్వర్యం లో జరిగిన సమావేశం లో వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు కూలంకషంగా చర్చించడం జరిగిందని తెలిపారు.జిల్లా ప్రజా ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో తమ కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన హెచ్చరించారు.

## అదనపు కట్నం వేధింపులు, వివాహిత హత్యా కేసులో నిందితుడికి జీవిత ఖైదు : జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 08):వికారాబాద్ జిల్లా ధారూర్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నంబర్ 16/2012, సెక్షన్లు 498 (ఎ), 302 కింద నమోదైన కేసులో నిందితుడు పిచ్చకుంట్ల చంద్రయ్యకు వికారాబాద్ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి మంగళవారం జీవిత ఖైదుతో పాటు రూ. 7,000/- (జరిమానా చెల్లించని పక్షంలో, అదనంగా 6 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని) జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి వెల్లడించారు.దారూర్ మండలం అవుసుపల్లి గ్రామస్తురాలైన పిచ్చకుంట్ల నాగమణి చెల్లెలు అయిన కవితకు అవుసుపల్లి(అదే గ్రామం)కి చెందిన పిచ్చకుంట్ల చంద్రయ్యతో 2008 సంవత్సరం లో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో కవిత తల్లిదండ్రులు రూ. 1,00,000/- నగదు, 3 తులాల బంగారం, ఇతర వస్తువులను కట్నంగా ఇచ్చారు. వివాహం జరిగిన మొదటి రెండు సంవత్సరాలు కవిత కాపురం సజావుగా సాగింది.అయితే, ఆ తర్వాత కవిత భర్త పిచ్చకుంట్ల చంద్రయ్య తాగుడుకు బానిసై కవితను మానసికంగా, శారీరకంగా వేధించడం మొదలుపెట్టాడు. అంతేకాకుండా, కవిత తల్లిదండ్రుల వద్ద నుండి అదనంగా రూ. 50,000/- కట్నం తీసుకురావాలని వేధించేవాడు. 03-03-2012న రాత్రి 7:30 గంటలకు కవిత భర్త కంపెనీలో కూలి పని ముగించుకొని ఇంటికి వచ్చి, "రూ. 50,000/- అదనపు కట్నం ఎందుకు మీ తల్లిదండ్రుల వద్ద నుండి తేలేదని" కవితను తిడుతూ కర్రతో కొట్టాడు. ఈ వేధింపులను భరించలేక కవిత ఇంట్లో ఉన్న కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. మంటల బాధను భరించలేక ఇంట్లో నుండి బయటికి పరుగులు తీయగా, పక్కనే ఉన్న పి. అంజలమ్మ, లక్ష్మయ్యలు మంటలను ఆర్పినట్లు ఫిర్యాదు రావడంతో అప్పటి ఎస్ఐ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.అనంతరం మృతురాలు కవిత (మృతురాలు) కాలిన గాయాలతో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. ఇట్టి కేసులో దర్యాప్తు అధికారులు తమ దర్యాప్తు అనంతరం నిందితుడు పైన 498 (ఎ), 302 ఐపీసీ సెక్షన్ ల ప్రకారం కేసును మార్చడం జరిగింది. రెండవ దర్యాప్తు అధికారిని అప్పటి వికారాబాద్ డిఎస్పి కె. చౌడేశ్వరి దర్యాప్తు పూర్తి చేసి జిల్లా జడ్జ్ నందు చార్జ్ షీట్ సమర్పించగా జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి వాదోపవాదనలు విన్న తర్వాత నిందితునికి మంగళవారం శిక్ష విధించడం జరిగింది.ఈ కేసులో నిందితుడి (పిచ్చకుంట్ల చంద్రయ్య) కి శిక్ష పడే విధంగా కృషి చేసిన మొదటి దర్యాప్తు అధికారి (ఐఓ): (అప్పటి ఎస్ఐ) ఎం. రమేష్,రెండవ దర్యాప్తు అధికారి (ఐఓ) కె. చౌడేశ్వరి, అప్పటి వికారాబాద్,డిఎస్పి,(ప్రస్తుతం: ఎస్.పి., కర్నూల్ విజిలెన్స్ డిపార్ట్మెంట్, ఆంధ్రప్రదేశ్), ప్రస్తుత పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పి.పి.): పి. సుధాకర్ రెడ్డి, ప్రస్తుత సి.ఐ.పి., ప్రస్తుత ధారూర్ ఎస్ఐ బి. అనిత, సి.డి.ఓ.( , కోర్ట్ కానిస్టేబుల్) జె. శంకర్, లైసన్ ఆఫీసర్: బి. వీరన్న (ఎస్.ఐ.) అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.ఈ కేసులో బాధితురాలికి న్యాయం జరిగిందని, మహిళలపై జరిగే హింస పట్ల చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

# తట్టెపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చోరి ...

**▶▶ 50కిలోల బియ్యం – 31కిలోల కంది పప్పు ఎత్తుకెళ్లిన దొంగలు ▶▶ పీఎస్‌లో పిర్యాదు చేసిన అంగనవాడీ టీచర్**




పెద్దేముల్,మేజర్ న్యూస్ (జూలై 08)ః గుర్తు తెలియని వ్యక్తులు అంగన్‌వాడీ కేంద్రంలో చోరికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.అంగన్‌వాడీ టీచర్, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.పెద్దేముల్ మండల తట్టెపల్లి తండాకు చెందిన అంగన్‌వాడీ టీచర్ రేణుక ఈ నెల5న( శనివారం) విధులు నిర్వహించి అంగన్‌వాడీ కేంద్రం(సెంటర్)కు తాళం వేసి వెళ్లి పోయింది. అదివారం సెలవు కావడంతో సోమవారం ఉదయం సుమారు 7గంటల ప్రాంతంలో అంగన్‌వాడీ కేంద్రంను శుద్ధి చేయడానికి వచ్చిన ఆయ రుక్మిబాయికి అంగన్‌వాడీ కేంద్రంకు వేసిన తాళం విరిగి కనబడటంతో వెంటనే అమే అంగన్‌వాడీ టీచర్ రేణుకకు సమాచారం అందచేసింది. వెంటనే రేణుక ఈ విషయాన్ని సిడీపీఓతో పాటు మండల అంగన్‌వాడీ సుప్రవైజర్ అనితకు ఫోన్ ద్వార సమాచారం ఇవ్వడంతో అక్కడికి సుప్రవైజర్ వచ్చి అంగన్‌వాడీ కేంద్రంలో విచారణ జరుపగా 50కిలో బియ్యం, 31 కిలో కంది పువు చోరి జరిగినట్లు తెలసింది. మొత్తం 150 కిలో బియ్యం కేంద్రంలో ఉండగా , అందుల్లో కేవలం 50కిలోలు మాత్రం దొంగతనం జరిగినట్లు చెప్పారు. వెంటనే సుప్రవైజర్ అనితతో పాటు అంగన్‌వాడీ టీచర్ రేణుక ఈ నెల 7న (సోమవారం)పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు.పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియచేశారు.



# పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వైఎస్సార్

**–ఎమ్మెల్యే కాలె యాదయ్య**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 8) ః దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. వైఎస్సార్ 76వ జయంతి సందర్భంగా మంగళవారం షాబాద్ చౌరస్తాలోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి రెండుసార్లు సీఎంగా బాధ్యతలు చేపట్టి సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో ఇప్పటికి చెరగని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి అని, వైఎస్ఆర్ ప్రభుత్వ హయంలో ఆయన రూపొందించిన పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతులకు ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ, 104,108 అత్యవసర వైద్య సేవలు, ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ పథకం ద్వారా పేదలకు ఉన్నత విద్యను అందించిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కిందన్నారు. దేశం గర్వించదగ్గ నాయకుడిగా మన్ననలు పొందాడని ఈసందర్భంగా గుర్తు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల సొసైటి చైర్మెన్లు దేవర వెంకటరెడ్డి,గోనె ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, మర్పల్లి కృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, నాయకులు నరేందర్‌గౌడ్, సురేష్, సత్యనారాయణ, మహేష్, రవీందర్ తదితరులు ఉన్నారు.

## రాజకీయ నేతలతో జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం




కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 8): రాజకీయ పార్టీల నాయకులతో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సమావేశం నిర్వహించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.విజయ్‌కుమార్‌తో కలిసి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఓటరు జాబితాపై సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా సవరణలో ఉన్న విధి విధానాలను వివరించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు సహకరించాలన్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా బీఎల్ఏలను నియమించుకోవాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, డిప్యూటీ తహసీల్దార్ అనిత, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## విశాల్ నగర్ కాలనీ వాసికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్ మేజర్ న్యూస్ ( జూలై 08)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విశాల్ నగర్ లో నివాసముండే శ్రీహరి వైద్యానికి ఆర్థికంగా ఇబ్బందులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 56 000/-రూపాయల ఆర్థిక సహాయాన్ని స్థానిక మాజీ కార్పొరేటర్ పాపురం శ్రీనాథ్ రెడ్డి ఇప్పించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ. అనారోగ్యం కారణంగా వైద్యం చేయించుకున్న శ్రీహరికి ఆర్థికంగా ఆదుకోవాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు ను బాధితుడికి అందజేశారు అని వెల్లడించారు. ఎమ్మెల్యేకు శ్రీహరి కుటుంబ సభ్యులు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. దీంతోపాటు సాయిరాం ఎన్ క్లేవ్ కాలనీవాసులు ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలోని సమస్యలను వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిరాం ఎన్ కేవ్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు సర్వం సిద్ధం చేయాలి



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 8)ః బోనాల పండుగకు సర్వం సిద్ధం చేయాలని నరేందర్ రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని మంగళవారం పోచమ్మ కాలనీలోని పోచమ్మ దేవాలయం కాంపౌండ్ వాల్ ఫ్లోరింగ్ పనులని మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20వ తేదిన ఉన్నందువలన పనులు తొందరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ శాఖ బిజెపి అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# చీర్యాలలో సీజనల్ వ్యాధులపై అవగాహన

**- వనమహోత్సవంలో భాగంగా 300 మొక్కలు పంపిణీ - మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి నేతృత్వంలో విస్తృత కార్యాచరణ**




కీసర,మేజర్ న్యూస్ (జూలై 8):100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని చీర్యాల గ్రామంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు పంపిణీ చేశారు.వనమహోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి నేతృత్వంలో గ్రామంలో 300 మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. స్థానిక కాలనీవాసులకు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు సంబంధించి జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇంటింటికీ తడి %–% పొడి వ్యర్థాల వేరు చేసే విధానాన్ని వివరించారు.అలాగే, వీధి కుక్కలు, పెంపుడు కుక్కలపై యానిమల్ బర్త్ కంట్రోల్ కార్యక్రమంపై ప్రచారం నిర్వహించారు. రాజీవ్ గృహ కల్ప కాలనీలో పబ్లిక్ టాయిలెట్‌ను సందర్శించి, భూగర్భ మురుగునాళాల్లో చెత్తను తొలగించే పనులు చేపట్టారు. రోడ్లకు ఇరుపక్కల ఉన్న చెత్తను, పొదలను తొలగించారు. ప్రధాన రోడ్డులో గుంతలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సిమెంట్ కాంక్రీట్ /మొరం తో పూడిక పనులు పూర్తయ్యాయి. ఇందిరమ్మ ఇళ్ల పరిశీలనతో పాటు భువన్ యాప్‌లో ఆస్తుల నమోదు పురోగతిని మున్సిపల్ సిబ్బంది తనిఖీ చేశారు. వాణిజ్య లైసెన్సుల జారీ, భువన్ సర్వే వంటి మరిన్ని అంశాల్లో ప్రగతిని నమోదు చేశారు.ఈ కార్యక్రమాల్లో డి.ఈ.ఈ. బాల మురళి, మున్సిపల్ మేనేజర్ ఎ. వెంకటేశం, కార్యాలయ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# యాదగిరిపల్లిలో భూసార పత్రాల పంపిణీ

**- ఎరువుల వినియోగానికి భూసార కార్డులు మార్గదర్శకం**
**- వ్యవసాయాధికారిణి చంద్రకళ సూచనలు**
**- యూరియా తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని రైతులకు పిలుపు**






కీసర,మేజర్ న్యూస్ (జూలై 8):కీసర మండలం యాదగిరిపల్లి గ్రామ రైతు వేదికలో మంగళవారం భూసార పరీక్ష ఫలితాల పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. మే, జూన్ నెలలలో రైతులు సమర్పించిన మట్టి నమూనాల ఆధారంగా భూసార పరీక్షలు నిర్వహించి ల్యాబ్ ఫలితాలను అందజేశారు.
ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారిణి చంద్రకళ మాట్లాడుతూ, "రైతులు భూసార ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టాలి. భూమిలో ఏ పోషకాంశం ఎంత మొత్తంలో ఉందో తెలుసుకొని అవసరమైన మేరకే ఎరువులు వేయాలి" అని సూచించారు. యూరియా వినియోగాన్ని తగ్గించి, పశువుల ఎరువు, కంపోస్ట్, సేంద్రియ ఎరువులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.కార్డులోని ముఖ్యమైన అంశాలురైతులకు అందజేసిన భూసార కార్డుల్లో లభ్య నత్రజని, భాస్వరం, పొటాషియం శాతాలు, పీహెచ్ విలువ , లవణ సాంద్రత , సేంద్రియ కర్బనము , గంధకం , జింక్ , బోరాన్, ఇనుము, మాంగనీస్, రాగి తదితర మూలకాల శాతం వివరాలు పొందుపరచబడ్డాయి. ఈ సమాచారాన్ని అనుసరించి ఎరువుల వినియోగం చేయాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో.. ఏడియే ఎన్. వెంకటరాం రెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి వి. మాధవి లత, భూసార ల్యాబ్ ఏఓ ఎం. కృష్ణవేణి,ఎఈవో వందన, రాజ్‌కుమార్, చీర్యాల్ రైతు సేవా సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ 76వ జయంతి వేడుకలు

## డాక్టర్ వైఎస్సార్ గొప్ప నాయకత్వాన్ని స్మరించుకున్న కాంగ్రెసు నేతలు



షామిర్ పేట,మేజర్ న్యూస్(జూలై 8):ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, శ్రీ సీతారామ స్వామి దేవస్థానం చైర్మన్ పెండం లక్ష్మీనారాయణ, ధర్మకర్తలు ఎల్లేంకి భారతి, నానిగళ్ల హరిగోపాల్, గుడిసేని హరికృష్ణ, తూంకుంట జగదీష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూధన్ రెడ్డి, బాణాల జనార్ధన్ రెడ్డి, వజ్జల శేశాంత్, కత్తి రమేష్, రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, తిగ్గుళ్ల మురళి గౌడ్, తిగ్గుళ్ల దర్శన్ గౌడ్, సుతారిగూడెం దుర్గయ్య, గురిజాల బాబు, మన్నే బిక్షపతి, చింతల బల్వంత్ రెడ్డి, గట్టు ప్రదీప్ కుమార్, కట్ట శ్రీకాంత్ రెడ్డి, మిర్యాలకర్ సాయి కుమార్, నానిగళ్ల శ్రీనివాస్, బక్కోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ %–%"మాట తప్పని, మడమ తిప్పని, ఓటమెరుగని మహానేత వైఎస్సార్ ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్, పావుల వడ్డీకి మహిళల రుణాలు, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్సులు, ఇళ్ల పథకం, ఫీజు రీయింబర్స్‌మెంట్, నాలుగు శాతం మైనార్టీ రిజర్వేషన్లు, మహిళలకు 50 శాతం రిజర్వేషన్ వంటి అనేక చరిత్రాత్మక పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు" అని తెలిపారు.
ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అదే దారిలో ప్రజా పాలన కొనసాగిస్తున్నారని, రైతులు, మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు.

## సాయికుమార్‌ను సన్మానించిన... యువనేత రాహుల్ రెడ్డి

- నీటి సరఫరా శాఖ మేనేజర్ సేవా ధోరణికి ప్రజల ప్రశంసలు
- త్వరలో రెండు రోజులకోసారి నీటి సరఫరా



కీసర,మేజర్ న్యూస్ (జూలై 8):నాగారం మున్సిపాలిటీ పరిధిలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా మరియు మురుగునీటి బోర్డు మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన సాయికుమార్ గౌడ్, కాలనీల్లో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ చూపుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.ఆయన సేవా ధోరణిని గుర్తించిన యువ నాయకుడు కౌకుంట్ల రాహుల్ రెడ్డి మంగళవారం ఆయనను ప్రత్యేకంగా కలిసి గౌరవప్రదంగా సన్మానించారు.
ఈ సందర్భంగా మేనేజర్ సాయికుమార్ గౌడ్ మాట్లాడుతూ..."ప్రజలకు నాణ్యమైన నీటి సరఫరా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. త్వరలోనే రెండు రోజులకోసారి నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నాం" అని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రవీంద్రనగర్ కాలనీకి చెందిన రాజశేఖర్, శశిధర్ రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి : కమిషనర్ ఎం.ఎన్.ఆర్ జ్యోతి




శామీర్ పేట,మేజర్ న్యూస్, (జులై 07):వాణిజ్య సముదాయాల యజమాన్యులు ట్రేడ్ లైసెన్సు తప్పనిసరిగా తీసుకోవాలని తూముకుంట మున్సిపల్ కమిషనర్ ఎం.ఎన్.ఆర్ జ్యోతి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని వాణిజ్య సముదాయాలలో ట్రేడ్ లైసెన్సు పై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.సందర్భంగా కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ....వాణిజ్య సముదాయాల యజమానులు అందరూ తప్పకుండా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, రెన్యువల్ చేసుకొని వారు వెంటనే రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు పార్టీలకు ఎన్నికల సంఘం నోటీసు

**ఎన్నికల్లో పాల్గొనని కారణంగా రిజిస్టర్డ్ జాబితా నుంచి తొలగింపునకు సూచన**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 8):గత ఆరు సంవత్సరాలుగా ఏ ఎన్నికలోనూ అభ్యర్థులను నిలబెట్టని రెండు రాజకీయ పార్టీలను రిజిస్టర్డ్ జాబితా నుంచి తొలగించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు ప్రారంభించింది."తెలంగాణా స్టూడెంట్స్ యునైటెడ్ ఫర్ నేషన్ పార్టీ" మరియు "భహుజన్ సమాజ్ పార్టీ (అంబేద్కర్ పులే)"లు 2019 నుండి ఇప్పటి వరకూ జరిగిన లోకసభ, శాసనసభ, ఉప ఎన్నికల్లో ఒక్క అభ్యర్థినీ పోటీలో నిలబెట్టలేదు. ఈ నేపథ్యంలో ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 29%ూ% ప్రకారం, ఈ పార్టీలు ఇక రాజకీయ పార్టీలుగా కొనసాగడం సముచితం కాదని ఈసీ అభిప్రాయపడింది.వివరణకు అవకాశం %–% జూలై 15న విచారణ ఈ పార్టీలను రిజిస్టర్డ్ జాబితా నుంచి తొలగించే ముందు తమ వాదనలు వినిపించుకునేందుకు అవకాశం కల్పిస్తూ కమిషన్ నిర్ణయం తీసుకుంది. తాము ఎందుకు తొలగించకూడదో తెలుపుతూ జూలై 11లోపు పార్టీ అధ్యక్షులు లేదా ప్రధాన కార్యదర్శులు అఫిడవిట్‌తో పాటు సహాయక పత్రాలు సమర్పించాలని కోరింది.ఈ మేరకు జూలై 15న విచారణను చేపట్టనుంది. అప్పటికి స్పందన రాకపోతే, కమిషన్ తుది ఉత్తర్వులు జారీ చేస్తుందని స్పష్టం చేసింది. విచారణకు సంబంధిత పార్టీ ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాల్సి ఉంటుందని నోటీసులో పేర్కొంది.

సూర్య
www.suryaa.com
బుధవారం
9 జూలై 2025

## వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం

వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన దేప భాస్కర్ రెడ్డి





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 08):దివంగత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయంమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. వైయస్ఆర్ 76వ జయంతిని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం, చిత్ర లేఅవుట్ లో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.మండు వేసవిని కూడా లెక్క చేయకుండా రాష్ట్రమంతా పాదయాత్ర చేసి, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన గొప్ప నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. పంచె కట్టుతో తెలుగు సాంప్రదాయానికి గౌరవం,అభిమానం తెచ్చిన మహానుభావుడని, రాజకీయాల్లోకి అడుగు పెట్టినప్పటికి ఆయన పంచెకట్టుతో అందరినీ ఆకట్టుకున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, నేటి రాజకీయ నాయకులు వైఎస్ రాజశేఖర్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలుక ఉపేందర్ రెడ్డి, పున్న గణేష్ నేత, బండి మధుసూదన్ రావు, సురేష్, అంజిరెడ్డి, రాజు నాయక్, లింగస్వామి గౌడ్, పగడాల ఎల్లయ్య, కిరణ్, శ్రీశైలం, రామకృష్ణ గౌడ్, పెద్దావురా సైదులు, ప్రేమ్ నాయక్, సందీప్, నబి, శ్రీనివాస్ గుప్తా, మహమ్మద్, నరసింహ చారి, పటేల్, షఫీ, అనుదీప్, సమద్, జగన్నాథం, చందు, సూరి, వెంకటేష్ గౌడ్, సలీం, విప్లవ రెడ్డి, నాను, సుజాత రెడ్డి, మాధవి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనహృదయ నేత వైయస్. రాజశేఖర్ రెడ్డి

▶▶ మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

▶▶ ఘనంగా వైఎస్ఆర్ 76 వ జయంతి వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 8): సంక్షేమ పథకాలను రాజీ లేకుండా అమలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి అని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. వైయస్ఆర్ 76 వ జయంతి పురస్కరించుకుని కందుకూరు కాంగ్రెస్ పార్టీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు.మంగళవారం మండల కేంద్రంలో వైఎస్ఆర్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాల వేసి ఘనంగా నివాళ్ళుర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...వైఎస్ఆర్ అంటే ముందుగా గుర్తుకు వచ్చేది ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులు ఉన్నత చదువులు, చదువుకోవడానికి పీజురీయంబర్స్‌మెంట్ వంటి ఆనేక సంక్షమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. యావత్తు ప్రపంచం ఆయన పరిపాలన విధానాన్ని కొనియాడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ వైఎస్ ఎంపీపీ గంగుల శమంతప్రభాకర్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, మాజీ ఎంపీటీసీ సరికొండ పాండు, బీసీ సెల్ అధ్యక్షులు జగన్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ ప్రశాంత్‌కుమార్, పుష్ప దర్శన్, నాయకులు గుండ్ర సుధాకర్‌రెడ్డి, మోహినుద్దీన్, సయ్యద్ అజీజ్, గోపాల్‌రెడ్డి, పాండురంగారెడ్డి, పాండు గౌడ్, బాబు, శ్రీనివాస్ గౌడ్,నవీన్‌కుమార్, ఫయాజ్, మోటే రమేష్, పెరుమల్ల శేఖర్, గాదె కుమార్, యాదగిరి, కృష్ణ, ఏ.కృష్ణ, జగదీష్,శ్రీకాంత్, నియమ్ తదితరులు పాల్గొన్నారు.

# పోతురాజులకు పులి చర్మం ఆకారం వస్త్రాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 08):బోనాల ఉత్సవాల్లో పోతరాజులకు ప్రత్యేక స్థానముంది. పోతరాజంటే ఏడుగురు అక్కల ముద్దుల తమ్ముడు అమ్మవారిని పొలిమేర నుంచి గ్రామంలోని దేవాలయానికి తీసుకొచ్చేటప్పుడు, సాగనంపేటప్పుడు రక్షకుడిగా ముందు నడుస్తూ ఉంటాడు. తమ్ముడు పోతరాజు చూపిన దారిలోనే అమ్మవార్లు నడు స్తారని భక్తులు బావిస్తారు. పోతరాజు గావుతో శాంతించి పొలిమేర దాటుతారని నమ్ము తుంటారు.బోనాల జాతరలో పోతరాజు విన్యాసాలు అందరినీ ఆకట్టుకుంటాయి. శరీరం నిండా పసుపు, కుంకుమ పూసుకొని, చేతిలో చెర్నాకోల, కళ్ళకు కాటుక, నోట్లో నిమ్మకాయలతో నృత్యం చేస్తూ వేలాది మంది భక్తజన సందోహం నడుమ పోతరాజు చేసే సందడి అంతా ఇంతా కాదు. అమ్మవారికి నైవేద్యం సమర్పించే సమయంలో అతను కొరడాలతో చేసే నృత్యం కన్నులపండువగా ఉంటుంది.పోతూ రాజుల కోసం పులి చర్మంను తలపించే వస్త్రాలు.తెలంగాణ సాంస్కృతి సంప్రదాయలు తెలిపే బోనాల ఉత్సవలలో పోతూ రాజుల కోసం పాత బస్తి మదీనా చౌరస్తాలో గల నూట ఇరువై సంవత్సరాలు చరిత్ర కలిగిన మొహమ్మద్ క్యాప్ మార్ట్ నిర్వాహకుడు మహమ్మద్ ఇల్యాస్ బుఖరి, ప్రజల అభిష్టం మేరకు ఈ సంవత్సరం పోతూ రాజులకు పులి చర్మంను తలపించే బట్ట (వస్త్రం )ను ప్రత్యేకంగా తయారు చేయించారు. పోతూ రాజులకు పులి చర్మంను తల పించే బట్టను తొడిగిస్తే మరింత ఆకర్షనగా ఉంటుందని ప్రజల కోరిక మేరకు తమ షాప్ లో పులి చర్మంను తలపించే బట్ట,(వస్త్రం )మీటర్ 150,నుంచి 350,ధరకు అందు బాటులో ఉన్నయని మొహమ్మద్ క్యాప్ మార్ట్ నిర్వాహకుడు మహమ్మద్ ఇల్యాస్ బుఖరి తెలిపారు.తెలంగాణ సాంస్కృతి చాటే బోనాల పండుగ కు చాటుతాయని బోనాలు నిర్వహించే వారు తమ షాప్ లో వస్త్రంతో పాటు చెర్లకోళ్ల కూడ నాణ్యమైనవి లభిస్తున్నాయన్నారు.



## విద్యార్థులకు ఉల్లాస్ ట్రస్ట్ ఉపకార వేతనాలు పంపిణీ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 08): గ్రామీణ ప్రాంతాలలో చదివే విద్యార్థులకు 2025-26 సంవత్సరానికిగాను 9,10 తరగతుల విద్యార్థులకు ఉల్లాస్ ట్రస్ట్ ఉపకార వేతనాలు అందించారు. మంగళవారం మండలంలోని 40 మంది విద్యార్థులకు 1000 రూపాయల చొప్పున 40 వేల రూపాయలు అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ వాలంటరీ శిరీష, చంద్రభూషణ్ మాట్లాడుతూ... విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవి ఉత్తమ ఫలిలాలు సాధించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి అయూబ్, ఎండి బషీర్, మల్లిఖార్జున్ రావు, మంజలతరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కమిటి సభ్యులకు సన్మానం...



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 8)ః మణికొండ మున్సిపల్‌లోని శ్రీరామ్‌నగర్ కాలనీ, సెక్రటేరియట్ కాలనీ నూతన కమిటి సభ్యులను, ప్రసిడెంట్ సూర్యనారాయణరెడ్డిని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, బి. రవికాంత్‌రెడ్డి కలిసి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిజిఎం. శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన నరేందర్‌రెడ్డి



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 8)ః మణికొండ మున్సిపల్‌లోని నూతనంగా వచ్చిన హెచ్ . ఎం. డబ్ల్యూ. ఎస్ డి .జి.ఎం మణికొండ మున్సిపల్ శ్రీనివాస్‌రెడ్డిని మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేంద ర్‌రెడ్డి కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్‌లోని నీటి సమస్యలకు చెక్ పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జలమండలి మేనేజర్ రామక్రిష్ణారెడ్డి, జె.సిద్దప్ప, సి.బీరప్ప, బి. రవికాంత్‌రెడ్డి, జి. రవికాంత్‌రెడ్డి, జి. వినోద్, రవి సాగ ర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వృద్ధురాలి మృతి

▶▶ కొడుకు, కోడలితో కలిసి ఆర్టీసి బస్సులో వెళ్తున్న 63యేండ్ల వృద్ధురాలికి బస్సులోనే గుండెపోటు ▶▶ గుండెపోటుతో ఇబ్బందిపడుతే సొమ్మసిల్లిన వృద్ధురాలిని మధ్యలో రోడ్డుపైనే దింపి వెళ్ళిపోయిన ఆర్టీసి సిబ్బంది

▶▶ కుమారుడు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకుని సిపిఆర్ నిర్వహించినా అప్పటికే వృద్ధురాలు మృతిచెందిన ఘటన స్థానికులను కంటతడి పెట్టించింది



కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూలై 08): ఆర్టీసి బస్సులో తన కొడుకు, కోడలితో కలిసి ప్రయాణిస్తున్న 63యేండ్ల వృద్ధురాలు గుండెపోటుకు గురై బస్సులోనే సొమ్మసిల్లి పడిపోగా ఆమెను వైద్య చికిత్స కొరకు తరలించాల్సిన ఆర్టీసి ఉద్యోగులు నడిరోడ్డుపైనే దింపి వెళ్ళిపోవడంతో ఉక్కిరిబిక్కిరై ఆ వృద్ధురాలు మృతిచెందిన ఘటన స్థానికులను కంటతడిపెట్టించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కేశంపేట మండల కేంద్రానికి చెందిన నారని అనసూయ (63) తన కుమారుడు సుధాకర్, కోడలు విజయలక్ష్మి వద్ద గత కొన్ని రోజులుగా షాద్‌నగర్‌లో నివాసం ఉంటున్నది. ఈ మేరకు మంగళవారం సదరు వృద్ధురాలు అనసూయ తన కొడుకు సుధాకర్, కోడలు విజయలక్ష్మితో కలిసి షాద్‌నగర్ నుండి హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సులో బయలుదేరగా మార్గం మధ్యలో కొత్తూరు సమీపంలోకి రాగానే అనసూయ ఎదలో నొప్పి వస్తుందని చెప్తుండటంతోనే ఉలుకు పలుకు లేకుండా సొమ్మసిల్లి పడిపోయింది. ఇది గమనించిన ఆర్టీసీ సిబ్బంది ఆమెను కొత్తూరులో నడిరోడ్డుపై దింపేసి వెళ్లిపోయారు. దీంతో అనుసూయ కుమారుడు సుధాకర్ వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వటంతో సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది రోడ్డుపైనే ఆమెకు సీపీఆర్ చేసినప్పటికీ ఎటువంటి ఫలితం లేక అనసూయ అప్పటికే మృతి చెందిందని 108 సిబ్బంది నిర్ధారించటంతో కొడుకు, కోడలు రోదనలు మిన్నంటాయి. అనుసూయ మృతి పట్ల రోదిస్తున్న కుమారుడు, కోడలును చూసి అక్కడఉన్న ప్రయాణికులు, స్థానికులు కంటనీరు పెట్టుకున్నారు. చేసేది ఏమిలేక అనుసూయ కుమారుడు తమ కుటుంబ సభ్యులకు సమాచారం అందించి అక్కడినుండి మృతురాలిని ఓ ప్రైవేట్ వాహనంలో తమ ఇంటికి తీసుకువెళ్లారు. హృదయ విదారకమైన ఈ ఘటన కొత్తూర్ మండల కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 08): కేశంపేట మండల కేంద్రంలో మంగ ళవారం ఆకస్మికంగా మృతి చెందిన నారని హంసమ్మకు టుంబా నికి కేశంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్టు గుండ్రాతి రమణగౌడ్ రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేసి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్రాతి రమణగౌడ్, బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు జూలపల్లి అనసూయమ్మ, పగడాల అంజనేయులు, కోట చందు, సాకలి రాములు, గంజి చంద్రయ్య, నారని శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద షాపూర్ క్రీడా ప్రాంగణ స్థలం కబ్జాకు యత్నం

- పట్టించుకోని సంబంధిత మండల అధికారులు
- స్పందించని పెద్ద షాపూర్ గ్రామ సెక్రెటరీ
- భూ కబ్జాకు ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్








శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 08) : శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద షాపూర్ గ్రామంలో తగిన వనరులు ఉన్నప్పటికీ వాటిని అధికారులు పట్టించుకోవడం లేదని మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య అన్నారు. క్రీడా ప్రాంగణం, పల్లె ప్రకృతి వనం, నర్సరీ, మండల కార్యాలయ సముదాయం కోసం పెద్ద షాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 244 లో గల స్థలాన్ని గతంలో ప్రభుత్వ ఆధీనంలో సర్వే నిర్వహించి కేటాయించారు. ఇప్పుడు అదే స్థలం కొందరు వ్యక్తులు దాదాపు ఎకరం భూమికి పైగా ఆక్రమించి కబ్జా చేసి దున్నేశారు. ఇంత పెద్ద స్థాయిలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతున్న రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అధికారులు గానీ గమనించక పోవడం గమనార్హం. గ్రామపంచాయతీ కార్యదర్శి ఫోన్ ద్వారా సంప్రదిస్తే స్పందించడం లేరు. ఈ విషయంపై స్థానిక శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ మాట్లాడుతూ... పెద్ద షాపూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 244 లో పెద్ద షాపూర్ గ్రామ అభివృద్ధి అవసరాల కోసం, గతంలో పెద్ద షాపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా మార్చడం కోసం అనువైన ప్రదేశంగా ప్రభుత్వం గుర్తించింది. అందుకు తగిన వనరులు పెద్ద షాపూర్ గ్రామ రెవెన్యూలో ఉన్నందున మండల కేంద్రానికి అనువైన ప్రదేశంగా ఉంటుందని ఇక్కడ పోలీస్ స్టేషన్ సైతం నిర్మించారు. తదఅనుగుణంగా మండల కార్యాలయ సముదాయాల కోసం 244 సర్వే నెంబర్ భూమిని అధికారులు పిఓటి కింద తీసుకొని సర్వే నిర్వహించి కంచెను వేశారు. ఈ ప్రాంగణంలో మొత్తం దాదాపు 5 ఎకరాల పొలం ఉండగా... అందులో కొంత క్రీడా ప్రాంగణం, నర్సరీ, పల్లె ప్రకృతి వనం, తదితర గ్రామ అభివృద్ధి పనులకు కేటాయించారు. అయితే ఇప్పుడు కొందరు వ్యక్తులు ఈ రెవెన్యూ పరిధిలో దాదాపు రెండు ఎకరాల భూమిని కంచె ధ్వంసం చేసి దున్ని కబ్జా చేసి అన్యక్రాంతం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న గ్రామ సెక్రెటరీ మండల రెవెన్యూ అధికారులు మండల పంచాయతీ అధికారులు గాని ఎన్నడు పట్టించుకున్న పాపాన పోలేదు అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం శోచనీయమని ఆయన ఈ సందర్భంగా అన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఈ భూమిపై అక్రమానికి పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని మాజీ మండల ఎంపీపీ చెక్కల ఎల్లయ్య డిమాండ్ చేశారు. లేనియెడల పై అధికారులకు జిల్లా కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ భూమి అక్రమాలను ఆపేందుకు ఎక్కడికైనా వెళ్తామని ఆయన అన్నారు. సర్వే నిర్వహించి భూములు కాపాడాలని మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య అన్నారు.

## పర్మిషన్ ఒకలా..బహుళ కట్టడాలు మరోలా...

- అక్రమ భారీ నిర్మాణాలపై చర్యలేవి.. పలువురు ప్రశ్న...?
- బహుళ అంతస్తులకు వత్తాసు పలుకుతున్న అధికారులు
- అడిగే వారు లేరు... పట్టించుకునే వారు లేక.. ఇష్ట రాజ్యం



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 07): మీర్ పేట్ కార్పొరేషన్ పలు డివిజన్లోనీ వివిధ కాలనీలలో పర్మిషన్ ఒకలా బహుళ కట్టడాలు మరోలా ప్రజా ప్రతినిధులు అధికారులు కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ సొమ్ము చేసుకుంటూ కార్పొరేషన్ కు పెద్ద గండి కొడుతున్నారు. ప్లానింగ్ విభాగం పూర్తిగా అక్రమాలతో నిండిపోయి కంపు కొడుతుందినీ పలువురు గుసగుసలు వినపడుతున్నావి. అక్రమాలను అరికట్టాల్సిన అధికారులు పట్టించుకునేవారు అడిగేవారు లేరని కాలని వాళ్లు ఇష్టా రాజ్యాంగా సొమ్ము చేసుకుంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నాలుగు అంతస్తులకు పర్మిషన్ తీసుకొని పెంట్ హౌస్ తో ఔట్సోరింగ్ వాళ్లను సంతోషం పెట్టొచ్చని కబ్జాదారులు కక్కుర్తి పడుతున్నారు. కబ్జాదారుల కూరల్లో చిక్కుకుంటున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇచ్చిన పర్మిషన్ కన్నా బహుళ అంతస్తు లకు మరోలా పర్మిషన్ అడిగేవాళ్లే కరువయ్యారని కాలనీవాసులు ఆవేదనతో వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు అండదండలతో అధికారులు కొమ్ము గాస్తు న్నారని పలువురు కాలనీవాసులు సూటిగా ప్రశ్నిస్తే సిడిఎమ్ఏ పర్మిషన్, లేదా ఏదో ఒక వంక చెప్పి తప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మీర్ పేట్ కార్పొరేషన్ కు పెద్ద గండి కొడుతుంటే పట్టిం చుకునే వాళ్ళు అడిగేవాళ్లు కరువయ్యారని ఆవేదనతో స్థానికులు అంటున్నారు.

## నేడు కార్మికుల సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు




బాలాపూర్ నైజర్ న్యూస్(జులై 08): నేడు సిఐటియు బాలాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఈనెల 9వ తారీఖున దేశవ్యాప్తంగా స్వారత్రిక సమ్మెను యావత్ కార్మికులందరూ జయప్రదం చేయాలని సిఐటియు మండల కమిటీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిహెచ్ఎంసి కార్మికుల సమస్యలతో సలీసాలని వేతనాలతో కుటుంబాలు సతమతమవుతున్నారు. కార్పొరేషన్ అధికారులు కార్మికుల సమస్యలు చిత్తశుద్ధితో తీర్చాలని వాళ్లు కోరారు. కాంట్రాక్టు కార్మికులను టెండర్ పేరుతో తొలగించడం జరిగింది. ఐదు ఆరు నెలల నుంచి వేతనాలను చెల్లించమని అడిగినందుకు కార్మికులను పనిలోకీ రానీయడం లేదని తెలిపారు. జిహెచ్ఎంసి కార్మికులతో పాటు పలువురు కార్మికులు సమ్మెలో పాల్గొని 282 జీవోను రద్దు చేయాలని, అదేవిధంగా 10:00 గంటల పనిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ సమ్మెలో పొందపరచడం జరిగిందన్నారు. బాలాపూర్ మండల సిఐటియు కమిటీ పిలుపుమేరకు కార్మికులందరూ సమ్మెను పాల్గొని జయప్రదం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల సిఐటి యు అధ్యక్షులు దాసరి బాబు, సిఐటి సీనియర్ నాయకులు యాదన్న, ఏఐటీయూ మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, బీసీఎల్ మండల నాయకులు ధనుంజయ్, వృత్తిదారుల సంఘం నాయకులు యాదగిరి చారి, జిహెచ్ఎంసి కార్మికులు అంజయ్య, కె. నరసింహ, బాబు, మంగమ్మ, అండాలు జ్యోతి, లత, భాగ్య, లలిత రమణ, చంద్రకళ కార్మికులు తదితరులుపాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి





వికారాబాద్, మేజర్న్యూస్ (జులై 08): లారీని ఢీ కొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన వికారాబాద్ పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లి గ్రామానికి చెందిన యాదయ్య (తల్వార్)(32) సోమవారం సుమారు రాత్రి 10 గం.ల సమయానికి వికారాబాద్ నుండి తమ గ్రామానికి వెళ్తున్నాడు. మార్గమద్యలో ఎన్నెపల్లి పెట్రోల్ బంక్ దాటిన తర్వాత ఇసుక అడ్డ వద్ద ఉన్న ఓ లారీని బలంగా ఢీకొట్టాడు. దీంతో యాదయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు గమనించి దగ్గరలో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాని అంతలోనే అతను మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. తన స్వ గ్రామం మద్గుల్చిట్టంపల్లిలో మంగళవారం అంత్యక్రియలు జరిపారు. అందరితో అప్యాయంగా మాట్లాడే యువకుడు మృతి చెందడం పట్ల స్థానికులు కన్నీరుమున్నీరు అయ్యారు. మృతుడి అంత్యక్రియలకు వందలాదిగా తోటి స్నేహితులు, యువకులు వచ్చి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### తల్లిదండ్రులతో-ఉపాధ్యాయుల సమావేశం



పూడూర్ మేజర్ న్యూస్ (జూలై 08): ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు ఖాజా మైనోద్దీన్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని అంగడిచిట్టంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు బిఆర్ఎస్ పార్టీ మండల యువజన సంఘం అధ్యక్షులు కాట్న ప్రవీణ్ కుమార్ 40,000 విలువ చేసే స్పోర్ట్స్ డ్రెస్ లు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని, మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని అన్నారు. విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీసి వారిని అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు వారి ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడతాయని సూచించారు. పాఠశాల అభివృద్ధిలో భాగంగా అడిగిన వెంటనే యువజన నాయకులు ప్రవీణ్ కుమార్ చేయుతనందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వారిని అభినందించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపిసి చైర్మన్ అమృతమ్మ, మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, మాజీ ఎంపిటిసి నాగమణి విఠలయ్య,అంగన్వాడి టీచర్, ఆశా వర్కర్లు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలతో తీవ్ర నష్టం : రైతు పొట్టిగారి సాయిరెడ్డి



దోమ, మేజర్న్యూస్ (జులై 08): నకిలీ విత్తనాలతో తాను తీవ్రంగా నష్టాపోయానని దోమ మండల పరిధిలో ని దొంగ ఎన్కేపల్లి గ్రామానికి చెందిన రైతు పోట్టిగారి సాయిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం 2024 డిసెంబర్ 06వ తేదిన పరిగి పట్టణంలోని శ్రీ మహేశ్వరీ ఫెర్టిలైజర్ దుకాణంలో రూ. 1300 వెచ్చించి శ్రీగంగా, గోదవరి హైబ్రీడ్ సీడ్స్ కంపెనీకి చెందిన 25 కేజీల వరి బస్తాను తీసుకెళ్లి తమకున్న వ్యవసాయ పోలంలో వరి నాట్లు వేశానని తెలిపారు. అయితే దుకణాం యజమాని తీసుకెళ్లిన వడ్లు ఎకరానికి 30 క్వింటాళ్లు వస్తుందని చెప్పినప్పటికి తనకు మాత్రం కేవలం ఎనిమిది క్వింటాళ్లు మాత్రమే వచ్చిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తీవ్రంగా నష్టాపోయానని వాపోయారు. ఈ విషయంపై పరిగి ఏడీఏకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి తమకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని రైతు విజ్ఞాప్తి చేశారు.

# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం

### గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ పాండురంగారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై8): కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని తుక్కుగూడ మున్సిపాలిటీ సంస్థాగత ఎన్నికల సమన్వయ కర్త, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు.మంగళవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపాలిటీ క్రియాశీలక సభ్యులు, ముఖ్యనాయకులు,క్లసర్ కన్వీనర్,కో కన్వీనర్,సభ్యులతో కలసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం కోసం కెఎల్ఆర్ అదేశాల మేరకు మహిళలకు, యువతకు కమిటీలలో ప్రాధాన్యత ఇస్తూ మున్సిపాలిటీలోని వార్డు కమిటీలు అనుబంధ విభాగాల కమిటీలు,ఇందిరమ్మ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పార్టీ కోసం శ్రమించిన వారికి తప్పక గుర్తింపు లభిస్తుందనే భరోసా వారికి ఇవ్వాలని,పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కొత్త,పాత నాయకుల సమన్వయంతో పనిచేయాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంశం, జరిగిన దోపిడీ,చేసిన,అవినీతిని,ఎండగడతూ ప్రతిపక్షాల అసత్య ఆరోపణలను త్రిప్పికొడుతూ మీడియా, సోషల్ మిడియా ద్వారా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న గడప,గడపకు ప్రజా సంక్షేమ పథకాలు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ సేవలు 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రేషన్ కార్డుల మంజూరు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస్ పంపిణీ, రైతుల రుణమాఫీ, రైతు భరోసా, రేషన్ ద్వారా ఇస్తున్న సన్న బియ్యం, మహిళా సంఘాలకు ఇస్తన్న తోడ్పాటు తదితర పథకాలను అమలు చేస్తున్నది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగాల భర్తీ, బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అమలు చేయ డంతో పాటు పలు అభివృద్ధి పనులు చేస్తున్న విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించి చేపాలని అన్నారు. ఈ కార్యక్రమములో..మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ భవాని వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు జానకిరాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శివగల్ల,యాదయ్య, బోద పాండురంగా రెడ్డి కోటగళ్ళ రాజ్ కుమార్,, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సమంతా,బాస్కర్ రెడ్డి,ఎలగొండి పద్మ,మాజీ కౌన్సిలర్ కొండల్ యాదవ్, నాగిల్ల శేఖర్, శేకర్ రెడ్డి,శ్రీదర్ గౌడ్, మజర్ బాయి, అబ్దుల్ రహూప్,రవి కుమార్, ఫైజల్ ఖాద్రీ, కప్పలరాజ్,అస్మా,అనీస్,నసీమ్,షెహానాజ్,సారా,బాదర్ ఉన్నీస, షకీర,హసీయ,ఫరీదా,కతీజ,అమ్జద్,నవీన్ గౌడ్,నియాజ్ తదితర పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వ పథకాలు పొందాలంటే రైతు నమోదు చేసుకోవాలి

### బ్రాహ్మణపల్లి, ఆర్కపల్లిల్లో రైతు నమోదును పరిశీలించిన ఏడిఏ శోభారాణి, ఏఓ అరుణకుమారిలు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 08):కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలుచేస్తున్న పథకాలు పొందాలంటే రైతులంతా వ్యవసాయ విస్థరణాధికారుల వద్ద రైతు నమోదు చేసుకోవాలని ఆమనగల్లు ఏడిఏ శోభారాణి, మాడ్గుల మండల వ్యవసాయాధికారిణి జి. అరుణకుమారిలు సూచించారు. రైతు నమోదు చేయించుకున్న రైతులందరికి భూదార్ కార్డులు జారీ చేయబడతాయని, రాబోవు రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రైతుల సంక్షేమానికి అమలయ్యే ప్రతి పథకానికి ఈ కార్డులు అనుసంధానం చేయబడతాయని వారు వివరించారు. ఈ మేరకు మాడ్గుల మండల కేంద్రంతో పాటు ఇర్విన్ రైతువేదికల్లో అదేవిధంగా బ్రాహ్మణపల్లి రైతువేదికలో ఇదే వ్యవసాయ క్లస్టర్ పరిధిలోని ఆర్కపల్లి గ్రామంలో మంగళవారం వ్యవసాయ విస్థరణాధికారి గురుప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు నమోదు కార్యక్రమాన్ని ఏడిఏ శోభారాణి, ఏఓ అరుణకుమారిలు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు నమోదు ఆవశ్యకతను వారు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్కపల్లి మాజీ సర్పంచ్‌లు ఏర్పుల జంగయ్య, ఏ.పి జంగయ్య, మాజీ వార్డుసభ్యులు తోలు జంగయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు ఆకుతోట



నర్సింహ్మా గుప్త, తెలంగాణ కుమ్మరసంఘం రాష్ట్ర నాయకులు సిరుసవాడ చంద్రశేఖర్‌ప్రజాపతి, బిజెపి జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఆకుతోట జగన్‌మోహన్‌గుప్త, హనుమాన్ ఆలయకమిటి ఛైర్మన్ అంతిరెడ్డి, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

# మండల రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి

★మాడ్గుల, ఇర్విన్ గ్రామాల్లోని ఆధీకృత ఫర్టీలైజర్ షాపుల్లో యూరియా నిల్వలు పరిశీలించిన ఏడిఏ శోభారాణి, ఏఓ అరుణకుమారిలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 08): మాడ్గుల మండల రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులెవరు యూరియా గురించి ఆందోళన చెందాల్సిన పనిలేదని ఆమనగల్లు ఏడిఏ శోభారాణి, మాడ్గుల మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారిలు తెలిపారు. మండల కేంద్రంలోని వ్యవసాయశాఖచే అనుమతి పొందిన ఆధీకృత డీలర్ షాపులు శ్రీరామ ట్రేడర్స్, మనగ్రోమోర్ సెంటర్‌తో పాటు ఇర్విన్‌లోని శ్రీనివాస ట్రేడర్స్‌లలో యూరియా నిల్వలను మంగళవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు విక్రయించిన యూరియా వివరాలు, రికార్డులను పరిశీలించి డీలర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం ఏడిఏ, ఏఓలు మాట్లాడుతూ. మండలంలోని ఫర్టిలైజర్ ఆధీకృత డీలర్ షాపులలో యూరియా నిల్వలు ప్రస్తుతానికి రైతులకు సరిపడా ఉన్నాయని తెలిపారు. రైతులు యూరియా కొరకు ఆందోళన చెందాల్సిన పనిలేదని, యూరియా కావాల్సిన రైతులు సమీపంలోని ఆధీకృత డీలర్ షాపుల్లో బ్యాగుకు 266రూపాయల 50 పైసల చొప్పున చెల్లించి కొనుగోలు



చేయాలని, అదేవిధంగా తాము కొనుగోలు చేసినదానికి విధిగా రశీదులు పొందాలని సూచించారు.అనంతరం సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో సాగుచేసిన ఆయిల్ పాం ప్లాంటేషన్ సందర్శించడం జరిగింది. నీటి వసతి ఉన్న రైతులు తప్పనిసరిగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్‌ను పరిశీలించి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు ద్వారా 30 సంవత్సరాల వరకు ప్రతి ఏటా రెండు పంటలు తీసుకోవచ్చని, ఈ పంట సాగుచేసిన రైతులకు 30 యేండ్ల వరకు నికర ఆదాయం వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు గురు ప్రసాద్, ప్రియాంక , ఆయా గ్రామాల ఆధీకృత డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌కు ఘన నివాళి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జులై 08) ఆమనగల్లు పట్టణంలో మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. దివంగత రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో పార్టీ శ్రేణులంతా ముందుకు సాగాలని వారుకోరారు.ఎప్పటికీ మర్చిపోలేని నాయకుడు, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండిపోయే వ్యక్తి వైఎస్సార్ అని రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఆయనకే దక్కిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగన్, మార్కెట్ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం , మాజీ ఎంపీపీ లు ధనంజయ , అనిత విజయ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మంగ్లీ రాములు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ పర్వతాలు, నాయకులు ఖాదర్ ఖాద్రి, పులికంటి మైసయ్య,అబ్దుల్ ఖాదర్, కృష్ణ నాయక్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అలీమ్, కాలే మల్లయ్య, రాజు, ప్రసాద్, గౌస్, ఫరీద్, కొండల్, కొప్పు సుదర్శన్, కృష్ణ, దేవరసెట్టి మహేష్, విజయ్, మల్లేష్ , రఫీ, అంజద్, కొప్పు విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్కపల్లి కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

▶▶ ఉమ్మడి జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన కాశీవిశ్వేశ్వర వీరాంజనేయుడి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని గర్భగుడిలో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయకమిటి సభ్యులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 08): ఉమ్మడి జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలోని కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం 18వ వార్షికోత్సవ వేడుకలను ఆలయకమిటి సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సాయిబాబ శర్మ, వెంకట రమణ శర్మల ఆధ్వర్యంలో గర్భగుడిలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా ఆంజనేయస్వామికి ఆకుపూజ నిర్వహించారు.అనంతరం ఆలయకమిటి సభ్యులు మాట్లాడుతూ వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయ పునఃనిర్మాణం చేపట్టి 18 యేండ్లు పూర్తయినట్లు తెలిపారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు ఆలయకమిటి సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు ఆకుతోట నర్సింహ్మగుప్త, ఫంఢ్రప్రగఢ వెంకట్‌రావు, దండు శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఏపి జంగయ్య, ఆకుతోట జగన్‌మోహన్‌గుప్త, సిరుసవాడ చంద్రశేఖర్ ప్రజాపతి, సిరుసవాడ పాండు ప్రజాపతి, ఆదిమల్ల గిరి, ఆకుతోట జంగయ్య గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆర్టీసి బస్ ఢికొని వ్యక్తి మృతి



మాడ్గుల, మేజర్ న్యూస్ ( జూలై 08): మాడ్గుల మండల కేంద్రం సమీపంలో సెయింట్ మేరీస్ హైస్కూల్ వద్ద మంగ ళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసి బస్సు ఢీకొని బైక్ పై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందినట్లు మాడ్గుల సి.ఐ వేణుగోపాల్ తెలిపారు. సంఘటన గురించి ఆయన కథనం మేరకు మాడుగుల గ్రామానికి చెందిన దుబ్బా రవికాంత్ (28) మంగళవారం రాత్రి 7-40 గంటల సమయంలో మాడ్గుల నుండి పని నిమిత్తం బ్రాహ్మణపల్లి గ్రామం వైపు తన మోటార్ సైకిల్ పై వెళుతుండగా మాడ్గుల సెయింట్ మేరీ హైస్కూల్ వద్దకు రాగానే అతని ఎదురుగా హైదరాబాద్ నుండి అప్పారెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే ఇబ్రహీంపట్నం డిపో బస్సు డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వెళ్లి రవికాంత్ ను ఢీకొట్టడంతో అతని తలకు బలమైన రక్త గాయాలు అయి అక్కడికక్కడే చనిపోయినట్లు తెలిపారు. ఈ మేరకు మృతుడి తండ్రి దుబ్బ వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ వేణుగోపాల్ తెలిపారు.

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు

▶▶ పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడారు

▶▶ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ పారిజాత రెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 08): మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ గ్రామంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి నేతృత్వంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి లతోపాటు పలువురు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజా సేవకు తమ రాజకీయ జీవితాన్ని అంకితం చేసి వారిలో నిస్వార్థ నిఖర్సైన నేతల్లో అగ్రగణ్యులని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఏఐసీసీ కోఆర్డినేటర్ మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొనిరావడానికి మండు వేసవిని కూడా లెక్క చేయకుండా రాష్ట్రమంతా పాదయాత్ర చేసి పార్టీకి అధికారాన్ని కట్ట బెట్టిన ధీశాలి, దివంగత మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి పేరు స్ఫురణకు రాగానే ముందుగా అందరికి గుర్తుకు వచ్చేది అయన పంచె కట్టనీ అన్నారు.తెలుగు సంప్రదాయం అంటే ఆయనకు ఎక్కడలేని గౌరవం, అభిమానం. రాజకీయాల్లోకి అడుగు పెట్టినప్పటి నుంచి కూడా అయన పంచె కట్టును తన డ్రెస్ కోడ్ గా మార్చుకున్నారనీ పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడ్డారనీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, వైఎస్ఆర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,మహిళలు,కాలనీవాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శిథిలమైన ఇందిరమ్మ ఇళ్లకు బదులు కొత్తవి కేటాయించాలి

**శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్**



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 08) : శంషాబాద్ మండల పరిధిలోని పెద్దషాపూర్ రెవెన్యూలో గత 45 ఎళ్ల క్రితం నాటి ప్రభుత్వం పేద ప్రజలకు ఇందిరమ్మ ఆవాస్ యోజన క్రింద నిర్మించి ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లు నేడు పూర్తి స్థాయిలో శిధితావస్థకు చేరి కొన్ని పూర్తిగా కూలిపోయి వాటిల్లో నివాసముంటున్న ప్రజలు రోడ్డున పడ్డారు. నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కేటాపుంలో వీరికి మొదటి ప్రాధాన్యత కల్పించి ఇళ్లు లేని పేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చోరవ తీసుకొని జిల్లా కలెక్టర్ కి ఆదేశాలు ఇవ్వాలని శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ డిమాండ్ చేశారు.

## శంషాబాద్‌లో చిన్నారి కిడ్నాప్ కలకలం





శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై) : శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్నారి కిడ్నాప్ కలకలం రేపింది, శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కల్లు కాంపౌండ్ లో తల్లితోపాటు కూర్చుని ఉన్న చిన్నారిని మాటల్లో పెట్టి కిడ్నాప్ చేసిన గుర్తుతెలియని మహిళ తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మహిళ ఆచూకి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కంత్రమోని లక్ష్మీమమ్మ అనే మహిళ తన ఇద్దరు పిల్లలను తీసుకుని శంషాబాద్ కల్లు కంపౌండ్ లో కల్లు తాగుతుంది. అయితే అదే కల్లు కాంపౌండ్ లోకి వచ్చిన గుర్తుతెలియని మహిళ లక్ష్మీమమ్మ కూతురు కీర్తనను (6) మాయమాటలు చెప్పి ఎత్తుకెల్లాపోయింది. తన కూతురును ఎవరో గుర్తుతెలియని మహిళ మాటల్లో పెట్టి ఎత్తుకెల్లిద్దంటూ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన ఆర్టీఐఏ పోలీసులు నిందితురాలు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ప్రకృతిని పూజించే సీత్లాపండుగను ప్రజలంతా జరుపుకోవాలి

**– ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా కార్యవర్గసభ్యులు, కాంగ్రెస్ ఎస్టీసెల్ మండలాధ్యక్షులు లాలునాయక్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 08):ప్రకృతిని పూజించే సీత్లా పండుగను గిరిజన బంజారాలు వైభవంగా జరుపుకోవడం ప్రాచీన కాలం నుండే కొనసాగుతున్నట్లు లంబాడహక్కుల పోరాటసమితి రంగారెడ్డి జిల్లా కార్యవర్గసభ్యులు, మాడ్గుల మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు జఠావత్ లాలునాయక్ తెలిపారు.వర్షాలు సమృద్ధిగా కురిసి తమ కుటుంబాలు ఆయురారోగ్యాలతో ఉండాలని, పశుసంపదకు ఎలాంటి అంటువ్యాధులు సోకకుండ ఉండాలని గిరిజన, బంజారాలంతా ప్రకృతికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పెళ్ళీడుకు వచ్చిన యువతులు తమకు మంచి జరుగాలని కోరుతూ ప్రత్యేకంగా పెంచిన మొలకలతో స్థానికంగా వున్న అమ్మవారి ఆలయాల్లో పూజలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ మేరకు సీత్లా పండుగ వివరాలను మంగళవారం లాలునాయక్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ వెల్లడించారు. ఈ సందర్భంగా మాడ్గుల మండలంలోని అన్ని తాండాలలో నిర్వహించే సీత్లాపండుగను ప్రజలంతా పార్టీలు, సంఘాలకు అతీతంగా జరుపుకొని విజయవంతం చేయాలని కోరారు.

## డ్రైనేజీ పగిలిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధి





బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 08): యూ జీ డ్రైనేజీ చేస్తున్న నేతృతంలో కాంట్రాక్టర్ వారి జెసిపి పక్కనున్న డ్రైనేజీ పగిలిన చూసి చూడనట్లు ప్రజాప్రతినిధి వ్యవహరిస్తున్నారని పలువురు అనుకుంటున్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్లోనీ మధ్య అండర్ డ్రైనేజ్ కీ జెసిబి తో మట్టిని తీస్తున్న నేతృత్వంలో పక్కనున్న డ్రైనేజ్ పగిలి అస్తవ్యస్తంగా ఏర్పడగా కాలనివాళ్లు అడిగిన్న అప్పటికి చేపిస్తానని చెప్పి ముఖం చాటేసిన కాంట్రాక్టర్. ప్రజా ప్రతినిధి కాంట్రాక్ట్ కు వత్తాసు పలుకుతూన్న మాజీ కార్పొరేటర్, కాలనీ వాళ్లు డ్రైనేజ్ అస్తవ్యస్తంగా అయినది అని చెప్పిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు అనుకుంటున్నారు. కార్పొరేషన్ అధికారులైన డి ఈ, ఎ. ఈ ల తోపాటు వర్కింగ్ ఇన్స్పెక్టర్ భాస్కర్ అండదండలతో ప్రజాప్రతినిధి కాంట్రాక్టుకు బిల్లు వస్తే సాలని అనుకుంటున్నారు. చేసిన డ్రైనేజీలో నాష్కితమైన ప్రమాణాలు వాడి చేతులు దులుపుకున్నారనీ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి 33 వ డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఒకసారి పరివేక్షించాలని,అదెవిదంగా పగిలిన డ్రైనేజీ బాగుచేయాలిని కాలనీ వాళ్ళు కోరారు.

## సుల్తాన్ పల్లి ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డులు




శంషాబాద్, మేజర్ న్యూస్ శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామ రెవెన్యూలో సర్వేనెంబర్ 129, 142 లో మొత్తం 25 ఎకరాల 10 గుంటల భూమి వుండగా... ఈ భూమి గత కొన్ని రోజుల క్రితం ప్రభుత్వ భూమిగా సదరు హైకోర్టు ద్వారా ఆర్డర్ తెచ్చుకున్నారు. కావున ప్రభుత్వము ఈ భూమిని స్వాధీనం చేసుకొని రెవెన్యూ అధికారులు ఆర్ఐ కృష్ణ, ఆర్ ఐ సారిక,ఇతర రెవెన్యూ సిబ్బందితో కలిసి హెచ్చరిక క బోర్డును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ పల్లి గ్రామ ప్రజల విజయంగా భావిస్తూ ఈ భూమి గ్రామస్తులకే చెందే విధంగా అధికారులను కోరుతూ సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ యాటకారి సంగీతసిద్దేశ్వర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇందుకు సుల్తాన్ పల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మైనర్లను పనిలో పెట్టుకుంటే నేరుగా జైలుకే

★నల్లజెర్వు వెంకటశివ ఫౌల్ట్రీలో సి.ఐ వేణుగోపాల్ ఆధ్వర్యంలో సోదాలు– ఇద్దరు మైనర్లకు విముక్తి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 08):మైనర్లను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని, బాలకార్మికులతో పనులు చేయించేవారు నేరుగా జైలుకు వెళ్ళాల్సి ఉంటుందని మాడ్గుల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా మంగళవారం మాడ్గుల మండలం నల్లజెర్వు సమీపంలోని వెంకట శివ పౌల్ట్రీ ఫారంపై సి.ఐ వేణుగోపాల్ ఆధ్వర్యంలో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఇద్దరు మైనర్ బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేసుకోని విచారిస్తున్నట్లు సి.ఐ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎంతటి వారైనా పోలీసుశాఖ ఉపేక్షించబోదని ఆయన హెచ్చరించారు.ఈ సోదాల్లో పోలీసు ఉద్యోగులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సేవ చేసిన ఘనత ఆ మహనీయుడు వై యస్ ఆర్

బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 08): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలేసి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్ గూడ వైఎస్ఆర్ పార్క్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరై డాక్టర్ వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ఆర్ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచిపోయారని కొనియాడారు. 108, ఆరోగ్య శ్రీ లాంటి ఎన్నో పథకాల రూపకల్పన చేసి పేద ప్రజలకు సేవ చేసిన ఘనత ఆ మహనీయుడు డా. వైఎస్ఆర్ దిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవారు మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, విద్యార్థులు చిన్నారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశవాప్త సమ్మెకు టిడబ్ల్యూజెఎఫ్ పూర్తి మద్దతు

**టిడబ్ల్యూజెఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు**

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 08) : నేడు నిర్వహించే దేశవ్యాప్త సమ్మెకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని టిడబ్ల్యూజెఎఫ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరేశ్ లు ప్రకటనలో పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన సవరణ చట్టంతో పాటుగా 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపుకు, ఆందోళనలకు యూనియన్ సంఘీభావం ప్రకటిస్తుందన్నారు. సమ్మెలో ప్రతి ఒక్కరు బాగస్వామ్యపై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో బాగస్వామ్యం కావడం ద్వారా ఐక్యతను చాటిచెప్పిన వారవుతామన్నారు.